నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
మంగళవారం 15 ఏప్రిల్ 2025 పేజీలు 8

## కేంద్రమంత్రి అమిత్‌షాను కలిసిన ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సోమవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షాని ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒంగోలు మండలం గుండాయపాలెంలోని బకింగ్ హామ్ కెనాల్‌పై 17 కోట్లతో రోడ్డు, బ్రిడ్జి నిర్మించవల్సిందిగా కోరారు. అలాగే ప్రకాశం జిల్లా వెనుకబడిన జిల్లా అని ముఖ్యంగా ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంలో పశ్చిమ ప్రాంతం బాగా వెనబడి ఉందని, కనుక ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించాలని మాగుంట విజ్ఞప్తి చేశారు.

# ప్రపంచ మేధావి స్ఫూర్తితో సుపరిపాలన

అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఒంగోలులో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

నివాళులు అర్పించిన ఎమ్మెల్యేలు దామచర్ల, బిఎన్, కలెక్టర్, దళితనేతలు






ఒంగోలు, మేజర్‌న్యూస్: సమ సమాజ స్థాపన కోసం అవిశ్రాంతంగా పోరాడిన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఒంగోలులోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మేధావి, దార్శనికుడు అని కొనియాడారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన ఎంతో ముందు చూపుతో ఆలోచించారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయా వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఇదే దృక్పథంతో వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. బడ్జెట్లో చేసిన కేటాయింపులే దీనికి నిదర్శనమని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే జిల్లా యంత్రాంగం పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లాలో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నాయని,

మిగతా 3లో



## దేశానికి అంబేద్కర్ అందించిన ఆస్తి రాజ్యాంగం

దేశం గర్వించదగ్గ నాయకుల్లో డాక్టర్ అంబేద్కర్ ఒకరు

ఏడాదిలోగా అద్దంకిలో లైబ్రరీ ఏర్పాటుకు చేస్తా

అంబేద్కర్ జయంతి వేడుకల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మేజర్‌న్యూస్: భారతీయులకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందించిన అతిపెద్ద ఆస్తి రాజ్యాంగమే అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అద్దంకి పట్టణంలో సోమవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. నంబూరివారిపాలెం, బంగ్లారోడ్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలను తొలగించే శక్తి కేవలం ఒక్క చదువుకు మాత్రమే ఉందని అన్నారు. దీనిని గుర్తించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లండన్ యూనివర్సిటీల్లో పెద్ద చదువులు చదివి దేశం గర్వించే స్థాయికి ఎదిగారని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి,



హక్కుల సాధనకు అంబేద్కర్ ఎంతో కృషి చేశారని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా నిలిచిందని పేర్కొన్నారు. అంబేద్కర్ చదువుకు పెద్దపీట వేసినట్లు తెలిపిన మంత్రి వచ్చే ఏడాది కల్లా అద్దంకి నియోజకవర్గంలో అంబేద్కర్ పేరిట

మిగతా 3లో



## కనుల పండువగా రఘు నాయక స్వామి కల్యాణం

వివరాలు 3లో



# సామాజిక, ఆర్థిక సాధికారతతోనే సమానత్వం

దేశానికి రాజ్యాంగాన్ని అందించిన ఆర్థికతత్వవేత్త డాక్టర్ అంబేద్కర్

కలెక్టరేట్‌లో జరిగిన 134వ జయంతి వేడుకల్లో నివాళులర్పించిన ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన, కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గొప్ప ఆర్థికతత్వవేత్తగా ఎదిగి భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించారని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హెూం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి స్థానిక కలెక్టరేట్ ఆవరణలో సోమవారం ఘనంగా జరిగింది. అంబేద్కర్ జయంతి వేడుకల ప్రారంభ సూచికగా పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్ జ్యోతి వెలిగించారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి అతిథులు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులు జై భీమ్ జై భీమ్ అంబేద్కర్ అంటూ కోలాట నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించి బైపిసిలో 975 మార్కులు సాధించిన చీరాల ఎస్సీ విద్యార్థినీ కె.ధాత్రి, పర్చూరుకు చెందిన విద్యార్థిని ఎంపీసీలో 975 మార్కులు సాధించిన సమీరాలకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున నగదు బహుమతులను కలెక్టర్ అందజేశారు. యాజిలి గ్రామంలోని నీటి కుంటలో పడి ఇటీవల మృతి చెందిన ఎస్సీ బాలుడు జి.ప్రవీణ్ కుటుంబానికి కలెక్టర్ రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని మృతుడి తల్లికి చెక్కు రూపంలో నగదు అందించారు. సామాజిక, ఆర్థిక సాధికారతతోనే సమానత్వం లభిస్తుందని ఉద్యమాలు చేసిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని ఎంపి చెప్పారు. సమానత్వం కోసం రాజ్యాంగంతో చట్టాలు రూపొందించారని వివరించారు. ఎన్నో ఒత్తిళ్ళు వచ్చినప్పటికీ రిజర్వేషన్ల సాధించి పెట్టారని ప్రశంసించారు. ఓటు హక్కు ద్వారా సమాజంలో అణగారిన వర్గాలకు మహిళలకు సమాన హక్కులు కల్పించారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేదరికాన్ని రూపుమాపాలని పి-4 విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. 25 శాతంగా ఉన్న పేదరికాన్ని నిర్మూలించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పి-4 విధానంతో కృషి చేస్తుందన్నారు. పేదరికం, అంటరానితనాన్ని ధైర్యంగా ఎదుర్కొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యతో మేధావిగా చరిత్రలో

మిగతా 3లో





సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఘనంగా అంబేద్కర్ జయంతి

బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ప్రభుత్వం సోమవారం ఘనంగా నిర్వహించింది. స్థానిక గడియార స్తంభం సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా అధికారులు, పలువురు ఎస్సీ సంఘాల నాయకులు పుష్ప మాలలతో ఘనంగా నివాళులర్పించారు. జై భీమ్,జై అంబేద్కర్ అంటూ పెద్ద పెట్టున ప్రజలు నినదించారు. ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన శీతల పానీయాల స్టాల్స్‌ను పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు కలిసి ప్రారంభించారు. ఏర్పాటుచేసిన అంబేద్కర్ చిత్రపటానికి అతిథులు పుష్పమాలలతో



ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, ఎస్సీ సంఘాల నాయకులు జి.చా ర్వాక, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచనలు ఇప్పటికీ శక్తివంతంగా ప్రతిధ్వనిస్తున్నాయి: ఎల్.వెంకటపతి రాజు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: డాక్టర్ భీంరావ్ రాంజి అంబేద్కర్ మానవ గౌరవంపై ఆలోచనలు నేటి ప్రపంచంలో ఇప్పటికీ శక్తివంతంగా ప్రతిధ్వనిస్తున్నాయి అన్నారు పిట్టలవానిపాలెం మండల తెదేపా నాయకుడు లక్కం రాజు వెంకటపతి రాజు. మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు బదుగు కృష్ణ, డాక్టర్ అబ్రహాం వెస్లీ సౌపాటి, మద్దాల డేవిడ్, దీన బాబు, చింటూ, రమేష్ మండే, రాజేష్ మండే, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన బిజెపి నాయకులు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ అధ్యక్షుడు బాల నారాయణ ఆధ్వర్యంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రైల్వే స్టేషన్ బయట, స్టేషన్ లోపల ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రైల్వే స్టేషన్ సూపరెంటెంట్ కాజోడ్ మాల్ మీనా, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ, రూరల్ అధ్యక్షులు పేరిరెడ్డి, మని యాదవ్, బాబూ నాగేంద్ర, కొండారెడ్డి అనీల్ , కామరాజు గడ్డ శ్రీనివాస్, నరాలశెట్టి శ్రీనివాస్, కొమ్మినేని సూర్యనారాయణ , గుండ్రెడ్డి శ్రీహరి, తిలక్, గుగ్గిలం శ్రీను, రాజుగారు, ఒలేటి శ్రీను, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు మనందరికీ ఆదర్శం కావాలని భట్టిప్రోలు మండల పరిషత్ అధ్యక్షు రాలు దావూరి వెంకట లలిత కుమారి అన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరిం చుకుని నియోజకవర్గ మండల పరిధిలో జరిగిన కార్యక్రమాలలో సోమవారం ఆమె పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశం గర్వించదగ్గ గొప్ప సంస్కర్త,విద్యావేత్త,ఆర్థికవేత్త అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దావూరి నాగ మల్లేశ్వరరావు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాధికారానికి రాని జాతి అంతరించిపోతుంది



రేపల్లె, మేజర్‌న్యూస్: రాజ్యాధికారం లోనికి రాని జాతి అంతరించి పోతుందని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బహుజన సమాజానికి ప్రబోధించిన విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తెరిగి భవిష్యత్తులో అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క అంబేద్కర్ వాది పాటుపడాలని జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది దోవా రమేష్ రాంజీ పిలుపునిచ్చారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకల సందర్భంగా బాపట్ల జిల్లా రేపల్లె పట్నం నందలి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నెరుసు వెంకటరావు నాయుడు రేపల్లె మండలం కన్వినర్ కర్ర బాబురావు నాయకులు మండే యాకోబు,కిషోర్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని బాపట్ల ఆర్డిఓ గ్లోరియా అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెదనందిపాడు ఆర్‌ఓబి వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్గనైజేషన్ సభ్యులు రెయిన్ బో సంస్థ అధినేత చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ సరఫరా కార్యక్రమాన్ని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఆర్డిఓ గ్లోరియా, తాహసిల్దార్ సలీమా ప్రారంభించారు. పంపిణీ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, కోశాధికారి జోగి సువర్ణ రాజు, నల్లపాటి కిషోర్, విన్నకోట శ్రీనివాసరావు, పులిపాటి అమ్మయ్య, నరాల శెట్టి నాగరాజు, ఓటికుండల లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవలు మరువలేనివి: తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించటం జరిగింది. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, జాయింట్ సెక్రటరీ అశోధి రామకృష్ణా రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, ముఖ్య సలహాదారులు తోట దుర్గా రావు, సీనియర్ మాజీ సైనికులు సి హెచ్ వి కృష్ణా రావు, బాలా శివా రెడ్డి, కే ఆంజనేయులు, పసుపులేటి ప్రసాద్, డి వెంకటేశ్వర్లు, రుక్మాంధర రావు, వెంకట కృష్ణా రెడ్డి, వుడా నాగరాజు, కొట్ర శ్రీనివాస రావు, సింగయ్య, ఎస్పిబ శ్రీనివాసరావు, షేక్ బాజీ మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో అగ్నిప్రమాదల నివారణ: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: వేసవిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన గోడ పత్రాలను స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సోమవారం విడుదల చేశారు.సురక్షిత భారతదేశానికి ఐక్యం కావాలని కలెక్టర్ అనారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఉందన్నారు. వాటిని నివారించడానికి ముందస్తు అవగాహన చర్యలు ముఖ్యమన్నారు. విద్యుత్ ప్రమాదాలు నివారించాలని, గృహాలలో ప్రమాదాలు అరికట్టాలన్నారు. కర్మాగారాలు, గిడ్డంగులు, తాత్కాలిక నిర్మాణాలు, పందిర్లు ద్వారా ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ద్వారా ఏప్రిల్ 14 నుంచి 20 తేదీ వరకు జరగనున్న అగ్నిమాపక వారోత్సవాలలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. అగ్ని ప్రమాదాలు అరికట్టడానికి అందరి సహకార కావాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక సేవలశాఖ అధికారి సి మాధవ నాయుడు, ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు, డిపిఓ ప్రభాకర్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ రామకృష్ణ, ఎల్ డి ఎం శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించదగ్గ ఏకైక వ్యక్తి అంబేద్కర్



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రపంచం మొత్తం గర్విస్తున్న ఏకైక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి అన్నారు. పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ వసుమతి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రావలక్ష్మీ నెహ్రూ ప్రభాకర్, కనపర్తి రవి కిరణ్, సచివాల యం పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కీర్తిశేషులు మానేపల్లి నరసింహారావు చిరస్మరణీయులు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ ఆడిటర్, నిరాడంబరుడు, త్యాగశీలి,కీర్తిశేషులు మానేపల్లి నరసింహారావు చిరస్మరణీయులని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా కొనియాడారు. స్వర్గీయ నరసింహారావు నాలుగవ వర్ధంతిని పురస్కరించుకుని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నాలుగో వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడిటర్ నరసింహారావు బంధువులు,కుటుంబ సభ్యులు దేవస్థాన కమిటీ సభ్యులు, పలువురు ప్రముఖులు ఆడిటర్ గారి విగ్రహం వద్ద ఘన నివాళు ర్పించారు.ఈ కార్యక్రమంలో మానేపల్లి మహాబలేశ్వరరావు,మానేపల్లి వాగేష్ కుమార్, పాలకుర్తి రామకృష్ణ,దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా,ప్రధాన కార్యదర్శి ఆలపాటి ఉపేంద్ర, మానేపల్లి జగదీష్,మానేపల్లి హరిప్రసాద్, మానేపల్లి సుబ్బారావు,మద్దుల నారాయణ మాస్టారు,మద్దుల చంద్ర కిషోర్,నాళం కోటేశ్వరరావు,కూరాళ్ళ రవికుమార్,మహిళా కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు తూనుగుంట్ల నాగ సుధారాణి, ఎండూరి సూర్యప్రభ,పాలకుర్తి నిర్మల, బూర్ల రాజరాజేశ్వరి తదితరులు పాల్గొని ఆడిటర్ నరసింహారావు గారి గురించి,వారి సేవలను స్లాగించటం జరిగింది.

## యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి: ఎస్సై రవికృష్ణ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత సత్ప్రవర్తనతో మెలిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వేమూరు ఎస్సై రవికృష్ణ తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకుని వేమూరు మెయిన్ రోడ్ లో గంగోత్రి వాటర్ ప్లాంట్ యాజమాన్యం పాముల అనిల్ ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి జయంతి ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు ద్వారానే ఉన్నతిని సాధిస్తారనేది అంబేద్కర్ రుజువు చేశారన్నారు. యువత చదువుపట్ల మక్కువ చూపాలని కోరారు. కార్యక్రమంలో పాముల అనిల్, దళిత నాయకుడు బుస్సా నాగరాజు, వేమూరు,అంబేద్కర్ నగర్, తదితర గ్రామాల అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. వేమూరు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు అర్పించారు. అదేవిధంగా మండల పరిధిలోని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ పార్టీల ఆధ్వర్యంలో కూడా అంబేద్కర్ జయంతిని జరుపు కుని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# కనుల పండువగా రఘునాయక స్వామి కల్యాణం



## అకస్మాత్తుగా ప్రత్యక్షమై, గరుడ పక్షి ప్రదక్షిణలు





నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: నాగులుప్పలపాడు మండలం చదలవాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతా లక్ష్మణ సమేత రఘునాయక స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు. ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన చదలవాడ రఘునాయకస్వామి వారి కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లాలోని నాగులుప్పలపాడు మండలం చదలవాడ గ్రామంలో అగస్త్య మహాముని ప్రతిష్టించిన ఈ దేవాలయానికి ఎంతో చారిత్రాత్మక ప్రాధాన్యత ఉంది. సీతాదేవిని రావణాసురుడు అపహరించిన సమయంలో ఆమెను వెతుక్కుంటూ శ్రీరాముడు ఈ ప్రాంతానికి వచ్చాడని చెబుతారు. ఇక్కడ తనకు సహాయ సహకారాలు అందించిన వానర సైన్యాన్ని నాలుగు భాగాలుగా విభజించి నాలుగు దిక్కులకు పంపారని అందువల్లే ఈ గ్రామానికి చాతుర్వాటిక అనే పేరు వచ్చిందని స్థలపురాణం చెబుతోంది. ప్రతి ఏటా చైత్ర శుద్ధ దశమి నుంచి 16 రోజుల పాటు ఈ దేవాలయంలో కళ్యాణ మహెూత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు.

### గరుడపక్షి ఆగమనం

ఈ కళ్యాణ వేడకల్లో ఒక ప్రత్యేకత ఉంది. అదే, స్వామివారి కళ్యాణం రోజున స్వామివారికి తలంబ్రాలు పోసే సమయంలో ఒక గరుడపక్షి వచ్చి ఆలయంపై మూడు ప్రదక్షిణలు చేసి వెళుతుంది. ఉదయం 10 గంటలకు కళ్యాణ క్రతువును ప్రారంభించారు. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా స్వామివారికి తలంబ్రాలు పోసే సమయంలో గరుడపక్షి వచ్చి ఆలయంపై మూడు ప్రదక్షిణలు చేసి వెళ్లింది. భక్తులు గరుడపక్షిని చూసి భక్తితో మైమరచిపోయారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. కనులపండువగా నిర్వహించిన ఈ కళ్యాణ వేడకలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన రథోత్సవ కార్యక్రమంలో సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్, పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం

### 9 నెలల్లో రూ.4 కోట్ల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడం లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్‌ఎఫ్ ను పునరుద్ధరించారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ చికిత్స పొందిన 12 మందికి రూ .9,49,155 లక్షల చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం సంక్షేమం అభివృద్ధిని సమ ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ తొమిది నెలల పాలనలో పర్చూరు నియోజకవర్గంలో పేదలకు నాలుగు కోట్లకు పైగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశామని ఇది ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజల రక్షణ ప్రథమ కర్తవ్యం గా భావిస్తూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తూ ఆరోగ్య భద్రత కల్పిస్తున్నామన్నారు.



## దేశానికి అంబేద్కర్ అందించిన ఆస్తి రాజ్యాంగం

**మొదటి పేజీ తరువాయి** లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నేడు ఎన్నో దేశాల వారికి మార్గదర్శిగా ఉందని మంత్రి వివరించారు. దేశం గర్వించదగ్గ నాయకుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకరిని మంత్రి గొట్టిపాటి తెలిపారు. జాతీయ నాయకుడైన డా. బిఆర్ అంబేద్కర్‌ను ఏ కులానికో, మతానికో ఆపాదించడం సరికాదన్నారు. ఆయన అనుసరించిన మార్గాన్ని అనుసరించి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## సామాజిక, ఆర్థిక సాధికారతతోనే సమానత్వం



**మొదటి పేజీ తరువాయి** చెరగని ముద్ర వేసుకున్నారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ఉద్భవించిన నేతగా వారి హక్కుల కోసం నిరంతరం పోరాడిన యోధుడన్నారు. సమ సమాజ నిర్మాణంలో దేశానికి విశేషంగా సేవలందించారన్నారు. సామ్యవాదంతో ప్రపంచ మార్గదర్శకుడిగా అంబేద్కర్ నిలిచారని శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత అన్నారు. చిన్నతనంలోనే అంబేద్కర్ అస్పృశ్యతపై ఉద్యమించారన్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కొరకు రాజ్యాంగం ద్వారా అనేక చట్టాలు రూపొందించారన్నారు. అణగారిన వర్గాలందరికీ రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ నాటిన మొక్కలోనుంచి సంక్షేమం, సమానత్వ ఫలాలు నేడు అందుతున్నాయని బుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు చెప్పారు. నిరుపేదరికంలో జన్మించిన ఆయన అంటరానితనంపై పోరాడుతూనే మరోవైపు విద్యలో ఉన్నతంగా ఎదిగారన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విశ్వ మేధావిగా ప్రపంచ దేశాలు ప్రకటించి జయంతిని జరుపుకోవడం అభినందనీయమని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. భారత దేశానికి కోహినూరు వజ్రం కంటే విలువైన వ్యక్తి అంబేద్కర్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని రాజా దెబోరా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్, ఆర్డీవో పి గ్లోరియా, ఎస్సీ నాయకులు జి.చార్వాక, మాణిక్యరావు, లక్ష్మీ నరసయ్య, పల్నాడు శ్రీరాములు, ఎస్టీ నాయకులు ఎన్ మోహన్ కుమార్ ధర్మ, తదితరులు పాల్గొన్నారు.



## బాలింతలు, పిల్లలకు పోషకాహారం అందించాలి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అంగ న్వాడి 4 – టీచర్లకు, 16 – ఆయా పోస్టులకు నియామకపత్రాలను సోమవారం అందజేశారు. ప్రభుత్వ లక్ష్యాల ను ముందుకు తీసుకువెళ్లేందుకు పిల్లల సంరక్షణ తల్లుల ఆరోగ్యం అంగ న్వాడీ ఆయాలు టీచర్లు గురుతర బాధ్యతగా భావించాలన్నారు. పిల్లలకి ఇచ్చే పోషక ఆహారంలో రాజీ పడవద్దని ఎప్పటికప్పుడు ఆరోగ్యం పట్ల అప్రమ త్తంగా ఉండి విధులు నిర్వహించాలని కోరారు. విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాలు అందుకున్న టీచర్లను డాక్టర్ లక్ష్మీ అభినందించారు. ఈ కార్యక్రమం లో సిడిపివో భారతి, సూపర్ వైజర్స్ అనురాధ, జ్యోతి, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## విశ్వనాథపురంలో పట్టపగలే భారీచోరీ

### 20 తులాల బంగారం, 2 కిలోల వెండి అపహరణ



పొదిలి, మేజర్‌న్యూస్: విశ్వనాథపురం ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఓ ఇంట్లో పట్టపగలు భారీ దొంగతనం జరిగింది. ఈ ఘటనలో ఇంటిలోని 20 తులాల బంగారం, 2 కిలోల వెండినీ గుర్తు తెలియని వ్యక్తులు అపరించారు. సమాచారం తెలుసుకొని సంఘటన స్థలాన్ని సిఐ టి. వెంకటేశ్వర్లు, ఎస్సై వి.వేమన దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పట్టణంలో నిఘా నేత్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, వాటి కళ్ళు కప్పి వరుస దొంగతనాలు జరగడం పట్ల పట్టణ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నిన్న రామ్‌నగర్‌లో జరిగిన దొంగతనాన్ని పట్టణ ప్రజలు మరువక ముందే నేడు విశ్వనాథపురం లో పట్టపగలు దొంగలు హల్చల్ చేయడం పట్ల ప్రజలు భయాందోళనలను గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టణంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించి, బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.







# ప్రపంచ మేధావి స్ఫూర్తితో సుపరిపాలన

**మొదటి పేజీ తరువాయి** ఎస్సీ, ఎస్టీలలో ఇవి ఎక్కువగా ఉన్నాయని, ఈ పరిస్థితిని సరిదిద్దడంపై యంత్రాంగం దృష్టి సారించినట్లు ఆమె తెలిపారు. సినిమా థియేటర్లలో ఇంటర్వెల్ సమయంలో ఈ పాటను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే జనార్ధన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ బి. చిన ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ. అర్జున్ నాయక్, ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, హౌసింగ్ పీ.డీ. శ్రీనివాస ప్రసాద్, మెప్మా పి.డి. శ్రీహరి, ఈఈ భాస్కర్ బాబు, ఒంగోలు ఎం.ఈ.ఓ. కిషోర్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు. దళిత, గిరిజన సంఘాల నాయకులు నీలం నాగేంద్రం, ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, చప్పిడి వెంగళరావు, బిల్లా చెన్నయ్య, తోరతోటి ఆనంద్ మాదిగ, పీ.విజయేంద్ర బహుగుణ, కొమ్ము సుజన్ మాదిగ, సిహెచ్ ఆంజనేయులు, సిహెచ్ రవిశంకర్, దారా అంజయ్య, అశోక్ బాబు, పేరం సత్యం, పొట్లూరి లక్ష్మయ్య, పీ. సుభాష్ చంద్రబోస్, టీ. అంజయ్య, వై. శశిభూషణ్, కోటి మాదిగ, లింగంగుంట రవికుమార్, బొమ్మతోటి రమణమ్మ, ఆదిమూలపు ప్రకాష్, రఘురాం, పెద్దిపోగు కోటేశ్వరరావు, గొట్టిముక్కల సురేష్, చప్పిడి కోటేశ్వరరావు, చేజర్ల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ సైదా, తదితరులు పాల్గొన్నారు. దళిత, గిరిజన సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కలెక్టరును, ప్రజాప్రతినిధులను వారు కోరారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. దీనికి ముందుగా హెచ్‌సిఎం సెంటరులోని అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం కలెక్టరేట్ సెంటరులోని అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు పూలమాల వేసి అంజలి ఘటించారు. హెచ్‌సిఎం సెంటర్లో కేక్ కట్ చేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి: ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల అణగారిన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగం అనే ఆయుధంతో ప్రపంచానికి దారి చూపిన నిజమైన దార్శనికుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను కూటమి నేతలు ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక బైపాస్ రోడ్డులోని టీడీపీ పార్టీ ఆఫీస్ నుండి ముక్కోణం పార్క్ సెంటర్ వరకు యువత పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముక్కోణం పార్క్ సెంటర్ వద్ద గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య యాదవ్‌తో పాటు తనయులు గౌరీ అమర్నాథ్, మహేంద్ర నాద్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్, చీరాల టిడిపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు పురుషోత్తం, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, సుబ్బయ్య, సత్యానందం తదితరులు పాల్గొన్నారు..

**వైసీపీ నేత కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో....**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చీరాల ముక్కోణం పార్క్ సెంటర్లో వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, వాసుమల్ల వాసుబాబు, ఎవని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



**కాంగ్రెస్ నేత ఆమంచి ఆధ్వర్యంలో.........**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని చీరాల ముక్కోణం పార్క్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రేగోరి, దార్ల శాస్త్రి, పులిపాటి బాబురావు, మల్లెల బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

**దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో.....**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేరాల, చీరాల ప్రాంతాలలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నేతలు నివాళులు అర్పించారు.

**అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన తహసిల్దార్..**

చీరాల రూరల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని చీరాల తాసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ గోపికృష్ణ, మండల రెవెన్యూ ఉద్యోగులు కలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ గోపికృష్ణ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలు ఎంతమంది జీవితాల్లో నేడు వెలుగులు నింపాయన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.



**కావూరివారిపాలెంలో గుమ్మడి ఏసురత్నం ఆధ్వర్యంలో...**

చీరాల మండలం కావూరివారిపాలెంలో టిడిపి సీనియర్ నాయకులు గుమ్మడి యేసురత్నం ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని రూరల్ సీఐ శేషగిరిరావు ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దరబడి సురేష్,దరబడి రాజేష్, మూకిరి సన్నీ, జంగం ఎలిసా, దరబడి యాకోబు, దరబడి సుందర్, దుద్దు ఏసుపాదం, తాళ్లూరి సురేష్, దరబడి ప్రవీణ్, మూకిరి పాల్సన్, జంగం దేవకుమార్, దరబడి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## విజేతలకు మంత్రి గొట్టిపాటి అభినందనలు

అద్దంకి, మేజర్‌న్యూస్: నేషనల్ స్థాయిలో జరిగే ఐ ఎన్ టి ఎస్ ఓ లెవెల్ 2 పరీక్ష ఫలితాలలో అత్యధిక ప్రతిభ చాటిన అద్దంకి శ్రీ చైతన్య విద్యార్థులను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందించారు. బంగ్లా రోడ్డు నందు సోమవారం జరిగిన కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న తోట రోహిత్ వెంకట మధురిమ్ కు ల్యాప్ టాప్, మూడవ తరగతి చదువుతున్న ఆళ్ల ఆశ్రయ కు ట్యాబ్ ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే నేషనల్ స్థాయిలో గుర్తింపు రావడానికి శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న కార్యక్రమాలు బాగా ఉపయోగపడుతు న్నాయ ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ అంజు మ్, డీన్ కోటయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ గిరి, ఏవో నారాయ ణస్వామి, ప్రైమరీ ఫ్రీ ప్రైమరీ ఇన్చార్జులు విజయలక్ష్మి, సురేఖ, రాధ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ కరపత్రం ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: తెలుగు యువత ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుంచి జరగనున్న టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాన్ని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఈనెల 20 నుంచి పట్టణ శివారు రాజీవ్ కాలనీ నందు నిర్వహించనున్నట్లు తెలుగు యువత అధ్యక్షులు వడ్డవల్లి పూర్ణచంద్రరావు,తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ కాకాని అశోక్ తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆశీస్సులతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌కు ఆయన తనయుడు హర్షవర్ధన్ రానున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిగా 25 వేలు, రెండవ బహుమతి 20,000 మూడో బహుమతి 15వేల రూపాయలు గా నిర్ణయించినట్లు తెలిపారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కు 3116 రూపాయలతో పాటు ప్రతి మ్యాచ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఉంటుందన్నారు. పూర్తి వివరా లకు 6309466706, 6281376268, 8317516 711, 9398486697 నంబర్లను సంప్రదించాలన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేద్దాం: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఒంగోలు బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుల్లా బాలబాబు ఆధ్వర్యంలో కూటమి నేతలతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి ,యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, బిసి సెల్ అధ్యక్షులు తిరుపాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం బస్టాండ్ కూడలివద్ద మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి ఏర్పాటు చేసిన తాగునీటి చలివేంద్రాన్ని సోమవారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి తీవ్రతదృష్ట్యా ప్రజలకు పాదచారులకు ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా సమాజసేవలల్లో టిడిపి కూటమి నాయకులు ముందుండి ప్రజలకు సేవలు అందించాలని రహదారుల వెంబడి అవసరమైన ప్రాంతాల్లో వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నందున పార్టీశ్రేణులు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించి చలివేంద్రం ఏర్పాటు చేసిన వెంకటరెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల రమణయ్య (సర్పంచ్), సర్పంచ్ శ్రీరాంపద్మావతి, ఉపసర్పంచ్ వి.నరసయ్య, చెర్లోపల్లి సర్పంచ్ కామనబోయిన




రమణమ్మ వెంకటస్వామి, నాయకులు యన్.సి.మాల కొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, బోయిళ్ల నారాయణరెడ్డి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పోకల మాల్యాద్రి, కె.యేసురత్నం, వి.నారాయణ ఆచారి, రేనాటి వెంకటేశ్వర్లు(ఆర్.వి), పోకల రవిచంద్ర, బత్తుల వెంకటాద్రి, రాయిని వెంకటేశ్వర్లు, పి.రమణయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, శేఖర్, బిటిరెడ్డి, ఇండ్ల శ్రీను, రాజశేఖర్, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# గుంటి గంగమ్మతల్లి తిరునాళ్లలో ఉచిత వైద్యసేవలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామపంచాయతీ సోమవరప్పాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ గుంటి గంగమ్మ తల్లి అమ్మ వారి 100 వార్షిక తిరునాళ్ల సందర్భంగా తిరునాళ్లకు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమ పుల్లయ్య పార్క్ ఆవరణలో సోమ సుబ్బారావు పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించారు. తిరునాళ్లకు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చాపల వంశీకృష్ణని చాపల శాంత కుమారిని ప్రత్యేకంగా అభినందించారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ సోమవారం ఉదయం నుండి మంగళవారం ఉదయం వరకు నిరంతరంగా జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో అన్ని రకాల ఎమర్జెన్సీ కేసులకు అనుభవజ్ఞులైన వైద్యులచే ప్రాథమిక వైద్యం అందించడం జరిగింది. షుగర్, బీపీ పరీక్షలు చేసి



మందులు ఉచితంగా అందించడం జరిగింది. సుమారు 650 మందికి పైగా భక్తులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, సోమా ఆంజనేయులు, సోమా శ్రీకృష్ణ మురళి ప్రసాద్, సోమా వెంకట శ్రీనివాస్ బాబు, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ మేనేజర్ బైర్డెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ ఖాసిం సైదా, మార్కెటింగ్ పిఆర్ఓ గోపి, అనిల్, నాగరాజు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా కూటమి పాలన: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగానే రాష్ట్రంలో కూటమి పాలన సాగుతోందని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం దర్శిలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టీవెన్, కౌన్సిలర్ లు, దళిత సంఘాల నాయకులు, ఎస్సీ సోదరులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు దారం సుబ్బారావు, సానే సుబ్బయ్య, చిన్నా, వాసు, మహిళలు శోభరాణి, నాగమణి, అనుష జి.ప్రేమ్ కుమార్, కవల కుంట్ల గోవిందప్రసాద్ యంపిడిఓ కృష్ణ మూర్తి, యం.ఈ.ఓ రఘు రామయ్య, క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరుణాచలేశ్వర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని కొట్టాలపల్లె గ్రామంలో అరుణాచలేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్

కొండేపి, మేజర్‌న్యూస్: అణగారిన వర్గాల ఆశాకిరణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాజి ఏయంసి చైర్మన్ జి.రామయ్యచౌదరి, బిసి సెల్ అధ్యక్షులు బత్తుల నారాయణస్వామి అన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చ్చి తపటానికి పూలమాలలు వేసి తేదేపా పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి, అసాధారణంగా జీవించి, అసమాన్యంగా భారతదేశ చరిత్రను మలిచిన నేత అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, మండల యూత్ అద ్యక్షులు కాలేషా, పెద్దోడు, బూదవాటి సోమయ్య, యనమద్ది వెంకటేశ్వర్లు, మహేంద్ర, అనీల్ తదితరులు పాల్గొన్నారు.



**వైసిపి నాయకులు ఆధ్వర్యంలో....**

వైసిపి నాయకులు జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి, అసాధారణంగా జీవించి, అసమాన్యంగా భారతదేశ చరిత్రను మలిచిన నేత అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అరికట్ల కోటిలింగయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాఖా పిచ్చిరెడ్డి, స్టేట్ ఐటీ వింగ్ జాయింట్ సెక్రటరీ ఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, నియోజకవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షుడు అల్ల శ్రీనివాసరెడ్డి,కో ఆప్షన్ సభ్యులు బాబురావు, మండల సీనియర్ నాయకులు మండవ మాలకొండయ్య,బచ్చుల కోటేశ్వరరావు, పర్చూరి శ్రీనివాసరావు, పరుచూరి సుబ్బయ్య మోపర్తి నారాయణ, అరికట్ల హరినారాయణ, శేఖర్‌రెడ్డి, కోటి, రామయ్య, శ్రీనివాసరెడ్డి, చిన్నబ్బాయి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఫోర్స్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

**పెట్లూరు గ్రామంలో...**

పెట్లూరు గ్రామంలో గ్రామ టిడిపి నాయకులు అరెతోటి బాబురావు, వైఎస్ఆర్సీపీ నాయకుడు చిన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరెతోటి ఝాన్సీరాణి, టిడిపి నాయకులు, ఎంపీటీసీ కోటి రత్నం, శ్రీను, చెన్నకృష్ణ, సాంబయ్య, బ్రహ్మ య్య, సురేష్, ప్రకాశం, హరీష్, రాముడు, వేణు, సాగర్, వసంత్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆర్‌యంపి మిట్ట సాంభశివరావు ఆద్వర్యంలో జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు అంతకు ముందుగా ఆర్‌టిసి బస్టాండ్ నుంచి స్దానిక అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా స్థానిక విశ్వనాధపురంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని సృష్టించారని చెప్పారు. ఆయన సృష్టించిన రాజ్యాంగ నిబంధనలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో శోభన్ బాబు, టిడిపి తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మండల ,పట్టణ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా ఖుద్దూస్, మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, ఉప్పలపాడు సొసైటీ అధ్యక్షులు ఉలవ గోపి, మాజీ వార్డు సభ్యులు మీగడ ఈశ్వరరెడ్డి, యువ నాయకులు తానికొండ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ళ నాటి జ్ఞాపకాలు



**ఉత్సాహంగా అర్ధవీడు 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక**

**చిన్న నాటి జ్ఞాపకాలతో తీరంలో సందడి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: 25ఏళ్ళ నాటి జ్ఞాపకాలు...ఎక్కడో పశ్చిమ ప్రాంత మారుమూల గ్రామంలోని గురుకుల పాఠశాలలో చదివిన చిన్న నాటి చదువులు...సుదీర్ఘ కాలం తర్వాత బాల్య మిత్రులంతా సముద్ర తీర ప్రాంతంలో ఒక్కటైన సందర్భం...వారందరిలో మరుపురాని అనుభూతిని కల్గించింది. ఒంగోలు నియోజకవర్గంలోని కొత్త పట్నం సముద్ర తీర ప్రాంతంలోని చోళా రిసార్ట్‌లో అర్ధవీడు-2001, 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక ఎంతో ఉత్సాహంగా సాగింది. 25 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు ఒక చోట ఏకం కావడంతో వారి మధ్య ఆనందానికి అవధులు లేకుండాపోయింది. ఒకరుకొకరు అలనాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఆనంద సాగరంలో మునిగితేలారు. బాల్య మిత్రులతో చదువుకున్న చదువులు, కలిసి తిరిగిన ప్రాంతాలు, చేసిన అల్లరి ఒకరు కొకరు గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. అరకొర టెక్నాలజీ ఉన్న సమయంలో ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంత మారుమూల గ్రామం అర్ధవీడు గురుకుల పాఠశాలలో చదువుకున్నామని, 25 ఏళ్ళ తరువాత చిన్న నాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా ఈ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావడానికి కమిటీ సభ్యులుగా, నిర్వాహకులుగా వ్యవహరించిన తోటి మిత్రులకు వారి అభినందనలు చెబుతూ భవిష్యత్తులో కూడా ప్రతీ సంవత్సరం మిత్రులంతా కలిసే విధంగా ప్రణాళికలతో ముందుకెళ్తామని కమిటీ సభ్యులు తెలిపారు. చోళా రిసార్ట్‌లో ఆహార పదార్ధాలు, వసతులు చాలా బాగున్నాయని, పర్యాటక ప్రాంతంలో అన్నీ మౌళిక వసతులతో ఇక్కడ ఏర్పాటు చేయడంతో పర్యాటకులు ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ఆనందంగా తీరంలో గడపవచ్చునని పూర్వ విద్యార్థులు తెలియజేశారు.

## శ్రీచైతన్య విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేసిన ఎమ్మెల్యేఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: స్థానిక కందుకూరు, కోటారెడ్డి నగర్, శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఐఎన్‌టిఎస్ ఓ-2 పరీక్షలో ప్రతిభ చాటిన 4వ తరగతి చదువుచున్న దగ్గు జన్యశ్రీ గ్రాండ్ ప్రైజ్ క్రింద ల్యాప్టాప్ మరియు సి బ్యాచ్ నందు 8వ తరగతి చదువుచున్న కోటి చెల్సియా హర్షల్ ఫస్ట్ ప్రైజ్ క్రింద ట్యాబు సాధించారు. ఈ ఇద్దరికి స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు చేతుల మీదుగా బహుకరించారు. ఈ కార్యక్రమములో టీడీపీ పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ప్రిన్సిపాల్ బి సురేష్, ఆర్ఐ వై అనిల్ కుమార్, కోఆర్డినేటర్ జి శ్రీనివాసరావు, అకడమిక్ డీన్ జి బ్రహ్మయ్య, సి బ్యాచ్ ఇంచార్జి తన్నీరు శివయ్య, మ్యాథ్స్ హెచ్ ఓ డి హాజరత్తయ్య, ప్రైమరీ ఇంచార్జి పి సాయిశ్రీ, ఏవో డి వి సురేష్ నాయుడు, పిల్లల తల్లితండ్రులు టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి స్థల పరిశీలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్:మండలంలోని డిజిపేటలో ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా ఆరోగ్యకేంద్రం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, డిజిపేట గ్రామ మాజీసర్పంచ్ మండల టిడిపి సీనియర్ నాయకులు గోదాసు జయరాములు, పలువురు నాయకులతో కలిసి డిజిపేట గ్రామానికి సమీపంలో ఉన్న జాతీయరహదారి ప్రక్కన ఉన్న స్థలాన్ని పరిశీలించి త్వరితగతిన స్థల సేకరణ పూర్తిచేసి భూయజమానుల నుండి ప్రభుత్వానికి ఏర్పాటు చేయాలని వెంటనే భవన నిర్మాణపనులు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే స్థానిక నాయకులకు సూచించారు.అదేవిధంగా డిజిపేటలో ఆరోగ్యకేంద్రం ఏర్పాటుతో ప్రజలకు అందుబాటులో వైద్యసేవలు అందించవచ్చునని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే వెంట డాక్టర్ వెంగయ్య, గోదాసు జయరాములు, యన్.సి.మాల కొండయ్య, బత్తుల రమణయ్య, బోయళ్ల నారాయణరెడ్డి, కె.యేసురత్నం, చెరుకుపల్లె వెంకటరెడ్డి, డి.ఆదినారాయణ, పలువురు నాయకులు ఉన్నారు.

## శ్రీహరి హరసుత అయ్యప్పస్వామి 30వ వార్షికోత్సవ వేడుకలు

**అయ్యప్పస్వామికి విశేష పూజలు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కొత్తపట్నం బస్టాండ్ కూడలి లోని వేం చేసియున్న శ్రీహరి హరసుత అయ్యప్ప స్వామి 30 వార్షికోత్సవం సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామికి ఉదయం 6 గంటల నుండి ఆలయ అర్చక స్వామి నెల్లూరు మణికంఠ శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పంచామృతాభిషేకములు, విశేష అభిషేకములు జరిగినవి తదుపరి ఉదయం 11 గంటల నుండి అన్నసంతపున కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కాలే వెంకటేశ్వర్లు, దగ్గరుండి పరీక్షించారు. ఈ కార్యక్రమంలో నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొటారి నాగేశ్వరావు పాల్గొని అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కాలే వెంకటేశ్వర్లు, ట్రెజరర్ నాలం శివ గోవర్ధన్‌రావు, దాసరి హరి కోటేశ్వరరావు, చలవాది రామాంజనేయులు, కనమర్లపూడి బాల, బొమ్మిశెట్టి మహేష్, కర్రీ నాగరాజు పాల్గొన్నారు.



## బీసీ కార్పొరేషన్ అభివృద్ధి టిడిపితోనే సాధ్యం: ఎమ్మెల్యే కందుల

పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన బిసి కార్పొరేషన్ లోన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. బీసీ కార్పొరేషన్ నిధుల కోసం 9 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం కార్పొరేషన్ లోన్లను విడుదల చేసిందని చెప్పారు. ఆయా లోన్లను అర్హులైన బీసీలకు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శోభన్ బాబు పట్టణ మండలం టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి, గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు యూకేజీ, ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సి. హెచ్.శ్రీనివాస్ రెడ్డి గ్రాడ్యుయేషన్ డే ముఖ్య ప్రాముఖ్యతను విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు వివరించడం జరిగింది. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటలక్ష్మి, మంజూ రేఖ, అంజలి, పర్వీన్, రిహానా సువర్ణ, కమరునిస, రషీద, శైలజ, హస్మానా విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు భారతరత్న, భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్‌ఆర్‌సీపీ నాయకులు, లాలు నాయక్, చాట్ల గంగయ్య, వెన్న బ్రహ్మారెడ్డి, కృష్ణారెడ్డి, యేసు దానం బూదాల సుబ్బయ్య, సింగ యేసులు, యల్లయ్య, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం పాటుపడాలి



కర్లపాలెం, మేజర్ న్యూస్.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మహెూన్నత వ్యక్తిని ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు యేపూరి భూపతి రావు అన్నారు.కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ,ఐలాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భూపతిరావు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పిట్ల వసంత రెడ్డి,మాడా శ్రీనివాసరావు, కర్లపాలెం ఉప సర్పంచ్ పఠాన్, మునిపల్లె చిన్న, నాయకులు నక్కల శేషాద్రి, మద్దిబోయిన బుల్లియ్య, అంగలకుదురు ప్రకాష్ రావు, ఆట్ల బాల శంకర్ రెడ్డి,ముదునూరు రామరాజు,మేకల యిర్మీయా,పులుగు రాంబాబు,జనసేన పార్టీ నాయకులు చిలకల సురేంద్ర, కరిముల్లా, పిట్టు చంద్రశేఖర్ రెడ్డి,పిట్టు తిరుమల రెడ్డి, జానీ బాషా తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి: ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: నేటి తరం యువత నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశ ప్రగతికి పాటుపడాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, సీసీ హరికృష్ణ ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సోమవారం టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటే శ్వర్లు(వెంగయ్య) ఆధ్వర్యంలో మండల టిడిపి ఎస్సీసెల్ అధ్యక్షుడు కె.యేసురత్నం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటా నికి వెంగయ్య, నాయకులు పూలమా లవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదే శానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత రాజ్యాంగాన్ని నిర్మించడానికి డాక్టర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసినట్లు అందులో భాగంగా ప్రపంచస్థాయి మేధావులు ప్రశంసించేలా భారత రాజ్యాంగాన్ని నిర్మించి అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి కృషిచేసిన మహ నీయులు అంబేద్కర్ అని కొనియా డారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ వెంగయ్య, మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాల కొండయ్య, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల రమణయ్య (సర్పంచ్) ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి, చెర్లోపల్లి సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు కె.యేసురత్నం, మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ బాషా, నాయకులు డి.ఆదినారాయణ, కోట గిరి వెంకటేశ్వర్లు, కొత్త తిరపత య్య, కె.వెంకటకొండయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, ఇండ్ల లక్ష్మణ్, కె.ప్రసా ద్, యేసు, బి.వెంకటేశ్వర్లు, భూష ణం, పెద్దన్న, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ముప్పాళ్ళపాడులో పండుగలా అంబేద్కర్ జయంతి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మం డల పరిధిలోని ముప్పలపాడు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత సింబల్ ఆఫ్ నాలెడ్జ్ ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ పుట్టినరోజు పండుగను గ్రామ పెద్దలు పూలమాలలు వేసి ఘనంగా జై భీమ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ బాల చెన్నయ్య, దమ్ము చెన్నకేశయ్య, దమ్ము వెంకట చెన్నయ్య కుడారి బాల చెన్నయ్య, పెరుమాళ్ళ బాలచంద్ర కొటికల తిరుపతిరావు కొటికల చిన బాదుర్ల, దమ్ము చెన్నయ్య, తీట్ల నారాయణ, శెట్టి వెంకట రామచంద్రయ్య, దమ్ము నాగరాజు, పెరుమాళ్ళ బాల, కొటికల వెలుగొండయ్య, బొజ్జ యేసు, గూడూరి జయరావు, గూడూరి కొండయ్య, గూడూరి సదానందం, కొటికల బాలచంద్ర, కొటికల బాలకేశవ, దమ్ము శ్రీని వాసులు, కొటికల బాలబాదుర్ల, కోటపాటి రమణ, వేము వెంకయ్య, జల్ది నారాయణ, పా పాబత్తిని పిచ్చయ్య, పాపాబత్తిని కాశయ్య, జల్ది జోజి, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు భాజపా నేతల ఘన నివాళులు



అద్దంకి, మేజర్‌న్యూస్: భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థాపన దివస్ కార్యక్రమాలలో భాగంగా భారతీయ జనతాపార్టీ నిర్వహించిన భారత రత్న డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ సమ్మాన్ అభియాన్ క్రింద మండలంలోని మణికేశ్వరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పరుచూరి శ్రీనివాసరావు, ఈదా చిన్న శ్రీనివాసరెడ్డి, జాగర్లమూడి యలమందరావు, మంచెళ్ళ సుబ్రహ్మణ్యం, మందలపు శేషగిరి, వెంకటేశ్వర్లు, లక్కిసెట్టి అంజయ్య, మూకిటి శివ, మూకిటి శ్రీనివా సరావు, పులివర్తి వెంకటేశ్వర్లు, గంటుపల్లి శ్రీను, మందా కృపాకరరావు, మణికేశ్వరం హరిజనవాడ ప్రజలు పాల్గొన్నారు.

## భైరవకోనలో ఎమ్మెల్యే కాకర్ల సతీమణి లక్ష్మీ ప్రత్యేక పూజలు



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: ప్రసిద్ధిగాం చిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకో నలో సోమవారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సతీమణి కాకర్లలక్ష్మీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీకా లభైరవేశ్వరస్వామి శ్రీత్రి ముఖ దుర్గాంబ అమ్మ వారు శ్రీనగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శిం చుకుని పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసా దాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవ స్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృ ష్ణారెడ్డి, దేవస్థానం నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు సూచనల మేరకు దేవ స్థానం అర్చకులు ఎమ్మెల్యే సతీమణి కాకర్ల లక్ష్మిని దేవస్థానం పట్టువస్త్రాలు పూలమాలతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అంద జేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి కాకర్ల లక్ష్మీ, కుటుంబ సభ్యులు, పలువురు భక్తులు, పర్యాటకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



## దశదినకర్మకు హాజరైన మంత్రి గొట్టిపాటి

అద్దంకి , మేజర్‌న్యూస్: మండలంలోని వెంపరాల గ్రామంలో ఎం హనుమంతరావు ఇటీవలే బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించగా సోమవారం జరిగిన దశదిన కార్యక్రమం సం దర్భంగా హాజరై హనుమంతరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి వెంట కరి పరమేష్ స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: అయ్యప్ప స్వామి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా సోమవారం పట్టణంలో వెలిసి ఉన్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన అర్చకులు చిమట పట్టాభి స్వామి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు(బిల్డర్), డోలా శేషాద్రి, బైరెడ్డి జయరామిరెడ్డి, పందిటి హరీష్, గుత్తి వెంకటరాజా, కావిటి సుబ్బయ్య, మెంటా నరసింహారావు, ఠాగూర్, బత్తుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థికి అభినందనలు



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ఈసి విభాగంలో 1000 మార్కులకు గాను 980 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన బేస్తవారిపేట మండలానికి చెంది న తమ్మినేని చాతుర్యకు సిఎల్ఆర్ డిగ్రీ కళాశాల కరస్పాం డెంట్ సయ్యద్ షా అలీబాషా సోమవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఎల్ఆర్ జూనియర్ కళాశాల డైరెక్టర్ సిరిగిరి బ్రహ్మం, డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం గుండాల ముక్తేశ్వరరావు, ఏనుగుల రవికుమార్, ముతకపల్లి శ్రీనివా సరెడ్డి, పాలిసెట్టి నవీన్, పీవీ ఆంజనేయులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేద్దామని చీమకుర్తి సీ.ఐ., ఎం.సుబ్బారావు పేర్కొన్నారు. చీమకుర్తిలో అంబేద్కర్ జయంతిని ఘనంగా జరిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సీఐ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం అంబేద్కర్ అనునిత్యం పరితపించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బండ్ల డేవిడ్, ప్రతాప్, హనుమంతరావు, ప్రభాకర్, సుబ్బారావు, రామాంజనేయులు, కోటి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**కే ఎన్ పి ఎస్ ఆధ్వర్యంలో...**

అంబేద్కర్ జయంతిని కుల నిర్మూలన పోరాట సమితి (కెవిఎన్‌పిఎస్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే ఎన్ పి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దుడ్డు వెంకటరావు, మండల కార్యదర్శి ఆర్.తోటి రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ కొత్రపు రాఘవరావు, ప్రజా కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటి, బత్తుల మల్లికార్జున్, పేరం సత్యం, పిన్నిక శ్రీనివాసరావు, డేవిడ్ రాజ్, ఎలమంద బాబు, విస్తర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్లో...**

స్థానిక సంక్షేమ బాలికల హాస్టల్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధనకు అందరము కృషి చేద్దామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, తహసిల్దార్ బ్రహ్మయ్య, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య, మండల పరిషత్ పరిపాలన అధికారి వి. శ్రీనివాసరావు, హాస్టల్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు పట్టణం, క్లబ్ రోడ్డులోని ఆ మహనీయుని విగ్రహానికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కొనకనమిట్లలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: కొనకనమిట్ల లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గుజ్జుల ఎల మందారెడ్డి స్మారక భవనంలో అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి సభలో ఉన్నాగురాయపాలెం పశువైద్యాధికారి మంచికల మణి శేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని వాగుమడుగు సర్పంచి బూదాల జోసెఫ్ కమలాకర్ అన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు పీ. బాలనరసయ్య మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఫలితంగానే అట్టడుగు వర్గాల వారు రాజకీయ,విద్య ఉద్యోగాల్లో రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చినమనగుండం ఎంపీటీసీ కొండ్రు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ గొంగటి జనిఫా కరుణయ్య, నాయకులు అంబటి సుబ్బారావు, పందిటి ఏసేబు,జె. ఇజ్రాయిల్, నిశనం డేవిడ్, పెండెం కొండయ్య పీ వి కొండయ్య, రమేష్, చందు, అంబటి శ్రీను,దర్గీల సంఘం మాజీ అధ్యక్షులు పిల్లి చిన్న మైనారిటీ నాయకులు సందాని పలువురు నాయకులు పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్‌శంకర్ గిద్దలూరు పట్టణం, క్లబ్‌రోడ్డులోని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ పాల్గొని దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని, అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల నరసింహులు, కొప్పరపు నాగేశ్వరరావు, యువ నాయకులు కె.కృష్ణ, వీర చక్రం, సురేష్, మట్టేమల్ల పుల్లయ్య, శివపురం నాగేశ్వర రావు, కొప్పరపు వెంకటేశ్వర్లు, శేషాద్రి, జనార్ధన్, ప్రవీణ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

### గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయంలో..



బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నగర పంచాయతీ చైర్పర్సన్ పాముల వెంకటసుబ్బయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు లోక్కు రమేష్ పెద్దవలి బిల్లా రమేష్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ టపా వలి, పట్టణ ప్రముఖులు పాల్గొని నివాళులర్పించినారు ఈ సందర్బంగా ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగు జాడలలో నడవాలని పిలుపునిచ్చినారు.

## 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రం లో సోమవారం అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ ఆఫీసర్ సిహెచ్ హరిబాబు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ప్రజలు ప్రమాద నివారణకు తగుజాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సిహెచ్. వి.పాండురంగా రావు, జి.రంగస్వామిరెడ్డి, పి.జయప్రకాష్, సిహెచ్.రవి, సిహెచ్.చిన్న కోటేశ్వరరావు, వై.వి.ఎస్.శ్రీనివాసరావు, వైవిఎస్ రమేష్, జి.వెంకటేశ్వర్లు, వి.ఆంజనేయులు, టి.బాలకృష్ణ, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మక్కపల్లి ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని లక్ష్మక్కపల్లి స్కూల్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కశెట్టి జగన్ మాట్లాడుతూ ఎన్నో గొప్ప గొప్ప చదువులు చదివిన అంబేద్కర్ భారత దేశంలో ప్రముఖ లాయర్‌గా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా పేరు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు అబ్దుల్ షకూర్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలి



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మేజర్ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. సోమవారం మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిత్తూరి హారిక మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శివ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు సన్నిధి కిషోర్, మందగిరి వర్ధన్, మోహంత్ నాయక్, సంపత్, సింగా బూసి, కటికల దానం, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్..**

పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలుగుదేశం రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి ప్రధానకార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ఎస్సీ సెల్ నాయకులు చంటి, దీవెనయ్య, ఎస్కే మంజూరు, దేవయ్య, మౌలాలి, దూదేకుల తుమ్మల్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వరికుంట్ల కుటుంబ సభ్యులు

పొదిలి, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ దంపతులు మరియు కుటుంబ సభ్యులు సోమవారం దర్శించుకున్నారు. తొలుత స్వామివారికి తలనీలాలు సమర్పించారు. మాడవీధులను సందర్శించారు. వీరితోపాటు సురేఖ నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు ఉన్నారు.



## బడుగుల ఆశాజ్యోతి డా.బిఆర్ అంబేద్కర్

**– టిడిపి నాయకులు కాలంగి శ్రీనివాసులు**



తర్లుపాడు, మేజర్‌న్యూస్: గ్రామ సచివాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ పల్లెపోగు వరాలు, టిడిపి నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈర్ల వెంకటయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు గౌతకట్ల సుబ్బయ్య, పిఎంసి వెన్న రాజారాం రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ జె. సుధీర్, డిజిటల్ అసిస్టెంట్ రమణారెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దుర్గాభవాని, సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ విద్యార్థులు, పారిశుద్ధ కార్మికులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కందులను కలిసిన ఒగ్గు

పొదిలి, మేజర్ న్యూస్ : అమెరికా పర్యటన దిగ్విజయంగా ముగించుకుని వచ్చిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున షాప్ నందు పొదిలి శివాలయం ప్రతిపాదిక చైర్మన్ ఓగ్గు వెంకటరామయ్య, లక్ష్మీనారాయణ, మేడా చిన్న సుబ్బారావు ఆర్యవైశ్య నాయకులు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అమెరికా పర్యటనలో జరిగిన విషయాలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నాయకులతో పంచుకున్నారు.

# బీఆర్ అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

**– జయంతిలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, కంది రవిశంకర్ ఘన నివాళి –**



ఒంగోలు, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఒంగోలులోని హెచ్‌సిఎం కాలేజీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, రవిశంకర్ గ్రూప్ అధినేత, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ పూల దండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశంజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్ కుమార్, ఒంగోలు నగర జనసేనపార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి,ఆకుపాటి ఉష, సంయుక్తకార్యదర్శి సుంకర కళ్యాణి, 16వ డివిజన్ అధ్యక్షులు అల్లూరి శ్రీహరి, ఉపాధ్యక్షులు కర్రీ శ్రీకాంత్, జనసేన నాయకులు కాసాని వాసు మహేష్ జగతపి, తాళ్లూరి సాయి కుమార్, సాయి, శ్రీ సాయి, కాకు మాను శివ రావు,శెట్టి భవాని శంకర్, అశోక్, రమేష్, గణేష్, వీర మహిళ అనంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు ఆదర్శనీయం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం ఒంగోలులోని హెచ్ సి యం కళాశాల ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, జిల్లా పోలీసు కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం భారత దేశం శాంతి, అభివృద్ధి, సమతుల్యంవైపు ప్రయాణిస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందంటే అది ఆనాడు దార్శనికుడు అయినా అంబేద్కర్ ఆధ్వర్యంలో లిఖించబడిన ప్రస్తుత రాజ్యాంగం కారణం అని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, మహిళ పియస్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మహిళా పియస్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఒంగోలు తాలూకా సీఐ అజయ్ కుమార్, ఒంగోలు సిసిఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణ రెడ్డి, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం: డా. జాలాది మణిబాబు

**ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఘన నివాళి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ :-భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులోని హెచ్‌సిఎం కాలేజీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్ జాలది మణిబాబు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు అంబేద్కర్ కృషి చిరస్మరణీయం అన్నారు. సమానత్వం కోసం, సమాజంలోని రుగ్మతలపై తన చివరి శ్వాస వరకు అంబేద్కర్ పోరాడారు. అంబేద్కర్ ఆలోచనలు సిద్ధాంతాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయని బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ జాలాది మణిబాబు తో పాటు, రిటైర్డ్ చీఫ్ మేనేజర్ యూనియన్ బ్యాంక్ జీ.మస్తానయ్య, అధ్యక్షులు గేర అజయ్ బాబు, కార్యదర్శి ఒంగోలు వసంత్ కుమార్, గౌరవ అధ్యక్షులు అంగలకుర్తి ప్రసాద్ బాబు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

కొండేపి, మేజర్‌న్యూస్: అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని అగ్నిమాపక కేంద్ర అధికారి వెంకటరావు అన్నారు. సోమవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్ని మాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1944 సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీన ముంబైలోని ఓడ రేవులో ఆయుధాలు కలిగిన గన్ పౌడర్ కలిగి న ఫోర్ట్ స్టికింగ్ నౌకలో అగ్నిప్రమాదం సంభవించి పేలిపోయిన హార్బర్‌లో ఉన్న అనేక నౌకలకు ఇతర బిల్డింగులకు అగ్ని ప్రమాదం సంభవించిందని ఆ ప్రమాదంలో 336 మంది ప్రజలు, 66 మంది అగ్నిమాపక సిబ్బంది చనిపోయారని, మరో 87 మంది అగ్నిమాపక సిబ్బంది తీవ్ర గాయాలు పాలయ్యారని వారి సంస్మరణార్ధం, ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణ చ ర్యలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవా లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కరపత్రాలను, పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ప్రమాదంలో చనిపోయిన సిబ్బందికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ముందుగా అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక అగ్నిమాప సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎడ్ల పందేలలో డిఎస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం పంచాయతీలోని మంగమ్మ పల్లి గ్రామంలో వెలసిన శ్రీ మంగమ్మ గరాటయ స్వామి వారి తిరుణాల మహెూత్సవంలో రెండవ రోజు ఎడ్ల పందాలు కార్యక్రమంలో కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులతో మాట్లాడుతూ తిరుణాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని గతంలో తిరునాల్లో గొడవలు జరిగి బైండవర్ కేసులు ఉన్నాయని నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ఎస్సై కె.మాధవరావు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం



పామూరు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని టిడిపి యువ నాయకులు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు అన్నారు. టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు డోలా శేషాద్రి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, డోలా శేషాద్రి, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, షేక్ హాజీ గౌస్, మన్నం రమణయ్య, కొండిశెట్టి రమణయ్య, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ, నూర్జహాన్, కొండలరావు, గోళ్ళ వీరబాబు, పత్తు మస్తాన్, మండ్లా రమణయ్య, సాంబయ్య, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## పసుమర్రు మేజర్ పూడికతీత పనులు ప్రారంభం



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని పసుమర్రు మేజర్ కాలువ పూడిక తీత పనులను సంతమాగులూరు ఏఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు కంచేటి మురళి తదితరులు ప్రారంభించారు ఈ సందర్భంగా కాలువలోని నాచును కాలువ అంచునమన్న చల్లచట్లను తొలగింపునకు శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా తేలప్రోలు రమేష్ మాట్లాడుతూ గడచిన వైసీపీ ప్రభుత్వంలో కాలువల పరిస్థితి అధ్వానంగా తయారైందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి మెంబర్ కంచెటి ఎలమందయ్య కొప్పుక కొండలు చెన్నుపల్లి నీటి సంఘం అధ్యక్షులు మందపాటి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకి ఎమ్మెల్యే బూచేపల్లి, చెవిరెడ్డి ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గుంటి గంగమ్మ తిరునాళ్ళ సందర్భంగా ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇంఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ అసోసియేషన్ సభ్యు లు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి: విన్నకోట సురేష్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబే ద్కర్ అని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయ కులు విన్నకోట సురేష్ అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సోమవారం జనసేన నాయకులతో కలిసి స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మార్కెట్ ఫ్లైఓవర్ దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, తో కలిసి అంబేద్కర్ కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టి పాటి శ్రీకృష్ణ, బాపట్ల నియోజకవర్గ జనసైనికులు పసుపులేటి మహేష్, విష్ణుమొలకల చంద్రమోహన్, పడ మటి ధర్మారావు, కామిశెట్టి సాయి బాబు, కోకి రాజశే ఖర్ రెడ్డి, సంగీత ఏసోబు, అంకిరెడ్డి అనూష్, దాసరి వినోద్, మడసాని బాలాజీ, కంచర్లపల్లి నరేంద్ర, దండు ప్రోలు కిషోర్, మేకల కార్తిక్, మేకల విజయ్ కుమార్, పాలపర్తి నాగేశ్వర రావు, పాలపర్తి శ్రీను, దండుప్రోలు బాలకోటి, పన్నటి పోలురాజు, చింత దుర్గ ప్రసాద్, దొంతి కిషోర్, దొంతి కిరణ్, చిల్లర గోకుల్ తరుణ్, గావిని జేస్వంత్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మహనీయుడు అంబేద్కర్: గంటా అంజిబాబు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: రాజ్యాంగ స్ఫూర్తిని ఇనుమడింపజేసే విధంగా మహనీయుడు పూజ్యుడు బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం ఎంతో సంతోషకరమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంటా అంజిబాబు తెలియజేశారు. సోమవారం ఆయన 134వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు, ప్రముఖులు, బాపట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొనకొండ దేవరాజ్, బక్కా రోశయ్య, సాగర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు దండు రేణుక, ఎస్వీఆర్ కుమార్ పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు అంబేద్కర్: బాపట్ల రవికుమార్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యంతోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఎంఈఓ కార్యాలయం రోడ్ లోని అంబేద్కర్ దంపతుల విగ్రహాలకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కంకణాల బాలమ్మ, జిల్లా కార్యదర్శి మారం రవికు మార్, నాయకులు కె రాంబాబు, సలగల చంటిబాబు తదితరులు పాల్గొన్నారు

## మత్తు పదార్థాలు విక్రయిస్తున్న మహిళ అరెస్ట్



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామంలో పోలా సుజాత, ఆమె కోడలు పోలా విజయలక్ష్మి సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో యువకులకు మత్తు బిళ్ళలు నాటు సారాయి అమ్ముతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నా రని పక్కా సమాచారంతో నిఘ ఉంచి సోమవారం పోలా విజయలక్ష్మి స్టువర్టుపురంలోని ఒక ఇంటిలో దాగి ఉండగా వెదుళ్ళపల్లి ఎస్సై భాగ్యరాజ్ ఆమెను గుర్తించి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. ఇలా ఎవరైనా నాటు సారాయి, మత్తు బిళ్ళలు విక్రయం వంటి చట్ట వ్యతిరే కమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వెదుళ్ళపల్లి ఎస్సై భాగ్యరాజు హెచ్చరించారు.

## అంబేద్కర్ చూపిన బాట చిరస్మరణీయమైనది: ప్రసూనరాణి




బాపట్ల, మేజర్‌న్యూస్: అంటరానితనం, కుల నిర్మూలన కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన భారతీయ రాజకీయవేత్త, సంఘ సంస్కర్త అయిన బి.ఆర్. అంబేద్కర్ చూపిన బాట చిరస్మరణీయమైనదని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి అన్నారు. వ్యవసాయ కళాశాలలో జరిగిన డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఉన్నత విద్య ద్వారా మాత్రమే సమాజం పట్ల అవగాహన, బాధ్యత పెరుగుతాయని భావించిన అంబేద్కర్ కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి, పి.హెచ్.డి. ని సాధించి, భారత జాతీయోద్యమంలో పాల్గొని అణగారిన వర్గాలలో చైతన్యం కలిగించారని, నేటి ఆయన ఆశయాలే భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభాలుగా నిలిచాయన్నారు. సమానత్వ దినోత్సవంగా పిలువబడే ఈ కార్యక్రమంలో ఎన్.యస్.యస్. అధికారులు, భోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో అంబేద్కర్ జయంతి వేడుకలు



రేపల్లె, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు రేపల్లె పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందనీ, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘం అన్నారు.

## కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



బాపట్ల మేజర్ న్యూస్: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత సమాజానికి, పాలనకు విశేషమైన కృషి చేశారు అని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. సర్దార్ బేగ్ కొనియాడారు. కళాశాలలో సోమవారం నాడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ రోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీమ్రావ్ రాంజీ అంబేద్కర్ 135వ జయంతి ని దేశం గర్వంగా జరుపుకుంటోంది. సామాజిక సమానత్వానికి, దళితుల హక్కుల పరిరక్షణకు, దేశ భవిష్యత్‌కు ఆయన చేసిన సేవలు స్మరణీయమైనవి. డా. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించిన ముఖ్య శిల్పి. అణగారిన వర్గాలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయం వంటి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలన్నది ఆయన ముఖ్య ధ్యేయం. ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలన్న ఆయన సంకల్పం ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకం. ప్రతి ఒక్కరూ సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలన్న సందేశం ఇచ్చారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత న్యాయ కోవిదులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాన్ని మురళీధరరావు సూచించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి పుష్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి దిక్సూచి అంబేద్కర్




రేపల్లె,మేజర్‌న్యూస్: ప్రపంచంలోకెల్లా అత్యున్నతమైన రాజ్యాంగాన్ని లిఖించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ కొనియాడారు. సోమవారం డాక్టర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎంపిపి



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వైయస్ఆర్సీపీ నాయకుడు పిట్టలవానిపాలెం మండలం ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు, రాష్ట్ర ఎస్సీ నాయకులు మండే విజయ్ కుమార్, అంబేద్కర్ యూత్ తదితరులు.

## వెల్లటూరులో అంబేద్కర్ 134వ జయంతి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు బస్టాండ్ సెంటర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సోమవారం విగ్రహానికి పూలమాలలు వేసి,జై భీమ్ అని నినదిస్తూ నివాళులు అర్పించిన వెల్లటూరు టిడిపి అధ్యక్షులు మరియు వెల్లటూ రు క్లస్టర్ చైర్మన్ మోటూరు పుణ్య శ్రీనివాస్ కుమార్,ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ సభ్యుడు డొక్కా రామస్వామి, చీకటి శ్రీనివాసరావు,వెల్లటూరు గ్రామ సర్పంచ్ బొజ్జ రవి,ఎంపీటీసీ వాకా వెంకటనారాయణ,కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు,గొట్టిపాటి కృష్ణారావు, పోతార్లంక రాజేష్, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొని నివాళులర్పించారు.

సూర్య www.suryaa.com



## రోటరీ ఆధ్వర్యంలో 453వ రక్తదానం



అద్దంకి , మేజర్‌న్యూస్:రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో 453 వ రక్తదాన కార్యక్రమం సోమవారం జరిగింది. రక్త హీనత సమస్య తో బాధ పడుతున్న సంజీవ నగర్ వాసి దాసరి కళావతి (45) కి అత్యవసరముగా రక్తం ఎక్కించ వలసినదిగా వైద్యులు సూచించగా ఆమె బంధువులు రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్ మురళీ సుధాకరరావు సంప్రదించారు. ఈ నేపథ్యంలో మురళీ సుధాకరరావు సంతమాగులూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో రికార్డు అసిస్టెంట్ గా పని చేయుచున్న గొరకాయపాలెం వాసి కట్టాహనుమం తరావు (42)ని ప్రోత్సాహించి రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఇది చుండూరి మురళీ సుధాకరరావు ప్రోత్సాహంతో జరిగిన 453 వ రక్తదానం. మురళీ సుధాకరరావుని, రక్త దాత హనుమంతరావుని రోటరీ అధ్యక్షులు వీరయ్య అభినందించారు.

## ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన షాపులపై చర్యలు తప్పవు: ఎక్సైజ్ సూపరింటెండెంట్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి నడిపే వైన్ షాపులపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ బి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.సోమవారం వేమూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ఆయన అకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రివ్యూ నిర్వహించి కేసుల నమోదు విషయాల పై చర్చించారు. అధిక ధరలకు మద్యం అమ్మిన, బెల్ట్ షాపులు నిర్వహించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన షాపులపై చర్యలు గైకొనాలన్నారు.ఈ సందర్భంగా స్టేషన్ లో రికార్డులను పరిశీలించారు.ఎక్సైజ్ సిబ్బందికి సూచనలు అందజేశారు. ఆయనతోపాటు ఎక్సైజ్ సీఐ రవికుమార్,ఎస్ ఐ శ్రీకాంత్,సిబ్బంది ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన నామన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని మరుప్రోలు వారి పాలెం లో జనసేన పార్టీ బాపట్ల మండలం అధ్యక్షులు దాసరి ఏసుబాబు ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, పిట్టలవానిపాలెం మండల అధ్యక్షుడు హుస్సేన్ బేగ్ (దాదా) టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు దాసరి బాలస్వామి, కలుంకూరి పేతురు, సత్యనారాయణ మాస్టారు, ప్యార్లీ ఏసోబు చల్లపల్లి ఏసోబు, షేక్ రఫీ, సయ్యద్ అన్సారి, షేక్ జహీర్, గంట నాగమల్లేశ్వరరావు, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, గండూరి మోహన్, గ్రామ పెద్దలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు పిడిఏతో అఖిలేష్ యాదవ్ కృషి: మేధ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా సమాజవాది పార్టీ జిల్లా కార్యాలయము (మేధ కాలేజీ బాపట్ల ప్రాంగణము) నందు జరిగిన వేడుకలలో కార్యక్రమ నిర్వాహకుడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయమైన బడుగు బలహీన వర్గాల రాజ్యాధికార సాధన సాకారం చేసే దిశగా అఖిలేష్ యాదవ్ (పిచ్చిడే (వెనుకబడిన) దళిత అల్పసంఖ్యాక ఆదివాసి అగ్రవర్ణ పేదలు) సామాజిక న్యాయ సూత్రంతో పనిచేస్తున్నారని వెల్లడిం చారు. అఖిలేష్ యాదవ్ పిడిఏ ఫార్ములాతో గత లోక్ సభ ఎన్నికలలో ఉత్తరప్రదేశ్ లో 37 స్థానంలో విజయం సాధించి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించడమే కాకుండా కాంగ్రెస్ ఆరు స్థానాలు గెలుపొందటానికి దోహదపడినట్లు గుర్తు చేశారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ చట్టం ప్రచారం వక్ఫ్ బోర్డులో మహమ్మదీ యేతరులు సభ్యులుగా నియమింప పడటానికి దోహదపడే అంశాలు, వక్ఫ్ ఇవ్వాలని ఇవ్వవలనంటే ఐదు సంవత్సరాలు ఇస్లాం మతమును అనుసరిస్తున్నట్లు రుజువు కావాలని అంశాలు మొదలైన వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. బాబా సాహెబ్ జయంతి సందర్భంగా అతిథులు కేకు కోసిన తర్వాత ఆహుతులకు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. తదుపరి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కామ్రేడ్ సిహెచ్ గంగయ్య సిపిఐఎం పార్టీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి, జెట్టి జోసెఫ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్, సిపిఐ పార్టీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి తన్నీరు సింగరకొండ, దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ విలియం బూత్ కళాశాల ప్రిన్సిపల్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వం రావు, భాస్కర్ రావు, నాగేశ్వరరావు, తిరుమల రెడ్డి, బాపట్ల పట్టణ నాయకులు కామ్రేడ్ కె శరత్, రాజ్యాంగం పరిరక్షణ వేదిక నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి, బహుజన నాయకులు కొండ్రు శరత్ కుమార్, మొర్ల చిన్న వెంకటేశ్వర రావు, విల్సన్, బోయిన సూరిబాబు యాదవ్, దూళిపూడి బసవయ్య, దర్శి భాస్కరరావు, అంజుమన్ కమిటీ ఉపాధ్యక్షులు బాజీవలి, సెక్రెటరీ అబ్దుల్ కరీం షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణం లోని బంగళా రోడ్ లో గల అంబేద్కర్ కాంశ్యవిగ్రహంకు ప్రజా సంఘాలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అని అయన యావత్ భారతీయులకోసం ధృడమైన రాజ్యాంగాన్ని రాసారని ఆయన జయంతి కార్యక్రమంను కులమత ప్రాంత భేదం లేకుండా భారతీయులు అందరూ జరుపుకోవాలని అది మనందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పసుమర్తి చిన్న కోటయ్య, అద్దంకి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, బీఎస్పీ అద్దంకి కన్వీనర్ మందా జోసెఫ్, బుద్ధిస్ట్ సొసైటీ బాధ్యులు తాళ్లూరి బాబురావు, ఐక్యవేదిక ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు, ఐక్యవేదిక కార్యదర్శి శ్రీమన్నారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు అంకం నాగరాజు, సభ్యులు జైభీమ్ చంటిబాబు, జ్యోతి డేవిడ్, కొమ్మాలపాటి బుజ్జిబాబు, మంచు హనుమంతరావు, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

**రోటరీ ఆధ్వర్యంలో....**

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగనిర్మాత, ప్రపంచ ప్రసిద్ధ మేధావి, గొప్ప సంఘ సంస్కర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా బంగ్లారోడ్డు లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, షేక్ మహమ్మద్ రఫీ, డాక్టర్ దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, చిన్ని మురళీ కృష్ణ, సందిరెడ్డి శ్రీనివాసరావు, పి ఎల్ వి నరసింహారావు, అద్దంకి లేవి ప్రసాద్, తాళ్లూరి బాబురావు, ఏ జి పి రమేష్ బాబు, అన్నంగి సుబ్బారావు, కొల్లి సురేంద్ర, మన్నం త్రిమూర్తులు, పసుపులేటి ఆంజనేయులు, తమ్మన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఈవూరి గణేష్




రేపల్లె, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ రూపకర్త ప్రపంచ మేధావి న్యాయకోవిదుడు దేశ ప్రజలు స్వేచ్ఛగా పరస్పర గౌరవంతో కలిసిమెలిసి జీవించాలనే దృఢ సంకల్పంతో భారతీయులు గర్వించే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వైయస్సార్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ ఈవూరి గణేష్ కొనియాడారు. సోమవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తి తో చక్కగా చదువుకొని అత్యున్నత శిఖరా లను అధిరోహించాలని యువతకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఆర్ ఇ ఎఫ్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇమ్మానుయేల్ రెబ్బ వైయస్సార్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు కరేటి శేషగిరిరావు, మేడికొండ అనిల్, చిత్రాల ఓబేద్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సముద్రంలో చేపల వేట నిషేధం: శ్రీనివాసనాయక్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వ తేది వరకు సముద్ర జలాలో వేట నిషిద్ధం. ఈ కాలము నందు తల్లి చేపలు, తల్లి రొయ్యలు సంతాన ఉత్పత్తి ప్రక్రియ జరుగును తద్వారా మత్స్య సంపద పెంపుదల మరియు సుస్థిర చేపల వేట కొనసాగింపు, కావున యాంత్రిక పడవలు, మర పడవలు వేటకు వెళ్లరాదని ఆదేశించడమైనది. ప్రభుత్వ ఉత్తర్వులు ఉల్లగించిన వారిపై ఏపీ ఎం ఎఫ్ ఆర్ చట్ట ప్రకారం తగు చర్యలు తీస్కొనబడును మరియు వారికి ప్రభుత్వ రాయితీలు నిలుపుదల చేయబడునని తెలియజేశారు జిల్లా మత్స్యశాఖ అధికారి కే శ్రీనివాస్ నాయక్.



## జనసేన కార్యాలయంలో అంబేద్కర్ జయంతి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో చిలు రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయం నందు బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ మండల అధ్యక్షులు దాసరి ఏసుబాబు, పిట్లవారిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ (దాదా) ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు, బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, ఊస మాధవి, ఊస ప్రసాద్,కొక్కిరాల రాజేంద్ర, బడే అంకమ్మరావు,సత్యనారాయణ మాస్టారు,చల్లపల్లి ఏసోబు, షేక్ రఫీ, సయ్యద్ అన్సారి, షేక్ జహీర్, గంట నాగమల్లేశ్వరరావు, నామన శ్యామ్, నాగేశ్వరరావు, సురేష్, గోపి, వంశీ, వెంకటేష్,సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, గండూరి మోహన్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి: పేర్లి సునీల్‌కుమార్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భారత రాజ్యంగ నిర్మాత, పేద బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, పేదల పెన్నిధి, మహిళల పక్షపాతి, మానవ హక్కుల ప్రదాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు పేర్లి సునీల్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్, బాపట్ల లో ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ పేర్లి సునీల్ మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రత్నాకర్, పేర్లి సునీల్ కుమార్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ బిఎస్సి, సుశీల స్కూల్ ఆఫ్ నర్సింగ్ జి ఎన్ ఎమ్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునికరించిన క్రీడా ప్రాంగణం ప్రారంభం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల నందు ఆధునీ కరించబడిన క్రీడా ప్రాంగణాన్ని,క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు అధ్యక్షతన,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వరరావు పర్యవేక్షణలో వాకింగ్ ట్రాక్ ను బట్టు చంద్రశేఖర్-అరుణదంపతులు ప్రారంభించారు. వాలీబాల్ కోర్టును బట్టు నాంచారయ్య, గోపాల రావులు ప్రారంభం చేయగ,సాఫ్ట్ బాల్ కోర్టు ను చంద్రశేఖర్-



అరుణలు,బాల్ బ్యాడ్మింటన్ కోర్టును ప్రగడ శ్రీహరి సిద్ధార్థ ఉష లు ప్రారంభించారు. అనంతరం 100 మీటర్లు మరియు 200 మీటర్లు పరుగు పందెంలో విజేతలకు బహుమతులు అందజేశారు. వాలీబాల్ గేమ్ లో విన్నర్స్ కు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో దాతలు బట్టు నాంచారయ్య(చారి)-పద్మ,గొట్టుముక్కల గోపాలరావు-రమాదేవి,బట్టు చంద్రశేఖర్-అరుణ ప్రగడ శ్రీహరి-సిద్ధార్థ ఉషలను మొమెంటోలతో శాలువాతో, పుష్ప మాలతో పాఠశాల యాజమాన్యం సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు అతిథులు బాపట్ల జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ షేక్ కరిముల్లా, తిరుపతి రావు,మాచర్ల వెంకటేశ్వర రావు, అల్లాభక్షు,కొణతం తేజ,కరీం శెట్టి సుబ్బా రావు,శ్రీనివాసరెడ్డి,వంగర శేషగిరిరావు,రామనాథ రామకృష్ణ బి.ఎస్.ఆర్,కుందేటి రమేష్,ప్రసాద్ ల తోపాటు పాఠశాల ఉపాధ్యాయు లు సి హెచ్ ఉమామహేశ్వరరావు,సి హెచ్ శ్రీనివాసరావు,అనూల్ హక్,గార్యాల వెంకటేశ్వరరావు,బి శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు రేపల్లె అగ్ని మాపక శాఖ అధికారి వై సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రమాదం ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మరి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వంట చేయటానికి కట్టెల పొయ్యిలు వాడుతున్నారని, గాలులు ప్రారంభం కాకముందే వంటావార్పు పనులు పూర్తి చేసుకుని కాలుతున్న కట్టెలపై నీరు, ఇసుక పోసి ఆర్పి వేయాలని, సిగరెట్ బీడీ కాల్చివేసిన తర్వాత వెంటనే కాలి చెప్పు క్రింద పెట్టుకొని నొక్కిపట్టి ఆర్పి వేయాల నీ తదితర అంశాలపై అగ్నిమాపక శాఖ అధికారి సాంబశివరావు క్షుణ్ణంగా వివరించారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో జరిగిన గ్రామసభలో బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు, రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ సభ లో ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సూచించిన బాటలో ప్రతి భారతీయుడు నడుచుకుంటూ దేశాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లాలి అని పిలుపునిచ్చారు. దేశంలో వంద కోట్లకు పైబడి విభిన్న జాతులు, కులాలు, మతాలకు చెందిన వారు ఉన్నప్పటికీ అందరూ ఏకతాటి పై నడవటానికి కారణం కేవలం పటిష్టమైన భారత రాజ్యాంగం అని తెలియ జేశారు. అలాంటి శక్తివంతమైన రాజ్యాంగాన్ని అందించిన భారతదేశ ముద్దుబిడ్డ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ సభలో పాల్గొన్న సెక్రటరీ పి వేంకటేశ్వర రావు, గ్రామ పెద్దలు మాదా శ్రీనివాసరావు, టీడీపీ ఇన్చార్జి మునిపల్లె చిన్న మరియు గరిగంటి శ్రీనివాసరావు, నాగాంజనేయులు లు గ్రామ ప్రజలకు అంబేద్కర్ జయంతి శుభా కాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్‌కి ఘన నివాళి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మహనీయుడని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం నిజం పట్నంలోని సుబ్బయ్య ఆధ్వర్యంలో ఆయన నివాసంలో నాయకులతో కలిసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలకు విద్యుత్తు ఇన్వర్టర్ బహుకరణ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సి ఎస్ ఆర్ నిధుల క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నరసరావుపేట రీజినల్ హెడ్ టి. మాధురి ఆధ్వర్యంలో వెదుళ్లపల్లి శాఖ ద్వారా స్థానిక ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల నందు విద్యుత్ ఇన్వర్టర్ ను బహుకరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ . సునీల్, బాపట్ల ఎల్ డి మ్ కె.శివ కృష్ణ, బాపట్ల యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ టి. కమలాకర్, వెదుళ్లపల్లి శాఖ మేనేజర్ పి.విజయ్ సందీప్, మార్కెటింగ్ మేనేజర్ వి.అవి నాష్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డి ఎస్ రజియా, సిబ్బంది యూనియన్ బ్యాంక్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

## పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బాపట్ల అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు, జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ జనసేన పార్టీ నాయకులతో కలసి కర్లపాలెం సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తులసి కుమారి, మాడసాని బాలాజీ, శ్రీ కృష్ణ, సురేంద్ర తదితరులు ఉన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచనలు దేశ ప్రగతికి మూలం



నగరం, మేజర్‌న్యూస్: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అనునిత్యం సమాజం కోసం తపించారని, వారి రచనలు దేశ ప్రగతికి మూలమని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని స్థానిక గ్రామ సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన నగరంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి మాట్లాడారు. కాగా మండల పరిధిలోని నగరం, తాడివాకవారిపాలెం, వెనిగళ్ళవారిపాలెం, పూడివాడ, పెదపల్లి, మట్లపూడి, బోరమాదిగపల్లి, ధూళిపూడి, తోటపల్లి, పెద్దవరం, మంత్రిపాలెం, ఉల్లిపాలెం తదితర గ్రామాల్లోని అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామస్తులు, బీజేపీ నాయకులు తదితరులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు.

## పాపిరెడ్డిపాలెంలో మహా అన్నదానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామస్తులందరం కలసి మెలిసి గత 5 సంవత్సరాలుగా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుపుకొంటున్నామని గ్రామ పెద్దలు అన్నారు. కర్లపాలెం పంచాయతీ లోని పాపిరెడ్డి రామాలయం వద్ద శ్రీరామనవమిని పురస్కరించుకుని గ్రామ పెద్దలు, యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. ఉదయం సుప్రభాతం, గణపతి పూజ ,అష్టోత్తర శతనామ పూజలు, వసంతోత్సవం ఆలయ పూజారి మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం 4 వేల మందికి మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఆలయ కమిటీ,గ్రామపెద్దలు పర్యవేక్షించారు.

## ఉపాధిహామీ పథకం ఉపయోగించుకోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఉపాధిహామీ పథకం పనులను కార్డుదారులందరు ఉపయోగించుకోవాలని గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి అన్నారు. కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలోని పేదలు వలసలు వెళ్ళకుండా మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ యూనిట్ ఇంచార్జి చీరాల శ్రీనివాసరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పులుగు వీరబ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించండి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అందరూ చదువుకొని జ్ఞానమును పొంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయం గొప్పదని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో 134 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానుప్రసాద్, కార్యదర్శి వీరాస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం కమ్మవారి సేవా సంఘం వితరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో మండలంలోని శాంతినగర్ కు చెందిన ఏ రామారావు జీవనోపాధి నిమిత్తం టిఫిన్ వ్యాపారానికి 45000 విలువచేసే తోపుడు బండి వితరణ కార్యక్రమం సోమవారం జరిగింది.



సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ చేతుల మీదుగా నూతన వ్యాపారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అధ్యక్షులు మండవ మురళీ కృష్ణ, ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు వెంకటేశ్వర్లు, కన్వీనర్ కాట్రగడ్డ రఘు, ఉపాధ్యక్షులు బాపయ్య చౌదరి, మహిళా అధ్యక్షురాలు వడ్డేంపూడి సుజాత, గోగినేని శ్రీను, మోటుపల్లి చౌదరి మండవ సుబ్బారావు, యువత అధ్యక్షులు బొడ్డపాటి వెంకట్ తదితరులున్నారు.

సూర్య www.suryaa.com



## అంబేద్కర్ విగ్రహానికి అన్నా, జంకె ఘన నివాళి



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కోర్ట్ సెంటర్ నందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, మార్కాపురం మాజి శాసనసభ్యులు జంకే వెంకటరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

### పెద్దారవీడు గ్రామంలో ....



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దారవీడు గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుక సందర్భంగా టీడీపీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి టీడీపీ సీనియర్ నాయకులు జి.రామరాయణరెడ్డి, దుగ్గెం డేనియల్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యములో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొట్టం వెంకటేశ్వరరెడ్డి గొట్టం ప్రతాపరెడ్డి గొట్టం రామాంజనేయరెడ్డి, కొలగట్ల శివారెడ్డి, పొందుగుల వెంకటేశ్వరరెడ్డి, గుండారెడ్డి కృష్ణా రెడ్డి, బుక్కా సత్య నారాయణ, కొలిపర సాయి, గాజులపల్లి శీను, గాజులపల్లి నారాయణ, వేశపోగు జయరావు, వేశపోగు పోలరాజు పాల్గొన్నారు.

### ఒంగోలు బస్టాండ్‌లో ...



కనిగిరి, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను వివిధ రాజకీయ పార్టీలు, ఉపాధ్యాయ సంఘాలు ,ప్రజా సంఘాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. .పట్టణంలోని ఒంగోలు బస్టాండ్‌లో అంబేద్కర్ విగ్రహానికి వైఎస్సార్ సిపి నాయకులు మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పట్టణ వైసీపి అధ్యక్షులు సిరుపా గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు రామనబోయిన శ్రీనివాసులు, ప్రశాంతి, తమ్మనేని సుజాత, సీపీఐ నాయకులు సయ్యద్ యాసిన్, వై.రవీం ద్రబాబు, ,సీపియం నాయకులు పిసి కేశవరావు, ఏపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధిలో అంబేద్కర్ కృషి మరువలేనిదన్నారు. ఆయన ప్రపంచ మేధావిగా, భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి ఎంతో సేవ చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు.

### నగర పంచాయతీ పరిధిలో...



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని గిరిజన గురుకుల బాలికల సంక్షేమ వసతి గృహంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేత్కర 134వ జయంతి గురించి వార్డెన్ (ప్రిన్సిపాల్) రామయ్య నాయక్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగణ్యుడు, మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి. న్యాయ, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక, తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి. దేశ రాజకీయ, ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి వాటికి గట్టి పునాదులు వేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఈ కార్యక్రమంలో సచివాలయం సోషల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు నివాళులర్పించిన వైసిపి నాయకులు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కోన రఘుపతి ఆదేశాల మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బాపట్ల వైఎస్సార్సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని చెప్పుకొచ్చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని, సమానత్వం, సాధికారతను అందించారని పేర్కొన్నారు. గడచిన వైయస్సార్సీపి ప్రభుత్వ పరిపాలనలో అంబేద్కర్ ఆశయాలతో ముందడుగు వేశామని, నియోజకవర్గంలోని అణగారిన వర్గాలకు గౌరవం, న్యాయం అందించడానికి కోన రఘుపతి ఆధ్వర్యంలో ఎప్పుడూ పని చేస్తామని. అంబేద్కర్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు ఇనగలూరి మాల్యాద్రి, పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, ఏడుకొండలు, కోకి రాఘవరెడ్డి, పుష్పరాజ్యం, రాఘవమ్మ, మీరాభీ, ఎస్సీ సెల్ లీడర్ జోగి రాజా తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభించిన మాధవ నాయుడు





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఏప్రిల్ 14 నుండి 20 వరకు జరుగు అగ్నిమాపక వారోత్సవాలు బాపట్ల అగ్నిమాపక కేంద్రంలో కేంద్ర అధికారి వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా విపత్తు స్పందన అగ్నిమాపక అధికారి సి మాధవ నాయుడు అగ్ని ప్రమాదాల నివారణ చర్యల్లో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు సోమవారం నివాళులర్పించి ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భముగా పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అగ్నిప్రమాదములు జరగకుండా వాటి నివారణ జాగ్రత్తలు గురించి వాలు పోస్టర్స్, కరపత్రాలు జిల్లా విపత్తు స్పందన అగ్నిమాపక అధికారి సి. మాధవ నాయుడు చేతులు మీదగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో బాపట్ల పరిధి లోని స్కూలు విద్యార్థినులు, ప్రజలు పాల్గొన్నారు. బాపట్ల అగ్నిమాపక కేంద్రం నందు గల సిబ్బంది అగ్ని ప్రమాదములను నివారించుటకు గల పరికరములు, రెస్క్యూ పరికరములు వాటి పనితనములు గురించి తెలిపారు. బాపట్ల కేంద్రాధికారి వై.వెంకటేశ్వరరావు అగ్ని ప్రమాదములు ఏర్పడుటకు గల కారణములు, వాటి నివారణ పద్ధతులు గురించి వివరించారు.

## కనుల పండువగా శాంతి కల్యాణం



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము నందు స్వామివారి జన్మ నక్షత్రం అయినటువంటి స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామి వారికి సోమవారం శాంతి కళ్యాణ కన్నుల పండువగా జరిగింది. ఈ మహోత్సవం ఆలయ ఈవో మద్దినేని శ్రీనివాసరావు నేతృత్వంలో అర్చక స్వామి శ్రీ భాగవతుల నరసింహ ఆచార్యుల పర్యవేక్షణలో యజ్ఞిక స్వామి భాగవతుల కొండమాచార్యులు నిర్వహించారు. ఈ శాంతి కళ్యాణము నందు 13 మంది దంపతులు పాల్గొన్నారు. వివాహ, ఆరోగ్య, సంతాన, కుజదోష సమస్యల నివారణకు ఈ కళ్యాణ క్రతువులో పాల్గొన్నచో దోష నివారణ జరుగునని అర్చక స్వాములు తెలియజేశారు. ప్రతినెల స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున ఈ కళ్యాణము జరపబడుతుందన్నారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఆలయ ఈవో పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా అంబేద్కర్ 134 జయంతి వేడుకలు



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు ఆయా గ్రామాలలో మండల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్వచ్ఛంద సంస్థలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను సోమవారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అమూల్య ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, మండల వైసీపీ కార్యాలయంలో స్థానిక జడ్పిటిసి వెంకట్ నాయుడు సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరి, కొమరోలు గ్రామపంచాయతీ కార్యాల యంలో ఈఓఆర్‌డి బ్రహ్మయ్య, ఎర్రగుంట్లలో అంబేద్కర్ యువజన సంఘం దళిత మాల మహానాడు నాయకులు ఆదిమాల కొండయ్య, అలాగే ఆయా గ్రామాలలో పంచాయతీ సర్పం చులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, అధికా రులు, సిబ్బంది ప్రజలతో కలసి ఘనంగా అంబే ద్కర్ జయంతి వేడుకలను జరుపుకోవడం జరిగి ంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు భారతదేశంలో ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకుం టున్నామన్న రిజర్వేషన్లు పొందుతున్నామన్న సగటు మానవునిగా ప్రశ్నించే హక్కు కలిగి ఉన్నామన్న అది ఒక్క రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పుణ్య మేనని తెలియజేశారు.





## ప్రపంచ మేధావి బిఆర్ అంబేద్కర్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని నిర్మించిన ప్రపంచమేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని పలువురు అధికారులు అన్నారు.సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపిడిఒ ఎల్.బ్రహ్మయ్య, ఉపాధి పథకం ఏపీఓ శ్రీనివాసనాయక్ పలువురు అధికారులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయులు అంబేద్కర్ అని అదేవిధంగా భారత రాజ్యాంగం అనతికాలంలో తయారుచేసి ప్రపంచస్థాయి మేధావుల అభినందనలు అందుకున్న మేధావి అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బ్రహ్మయ్య, ఏపీఓ శ్రీనివాసనాయక్, ఇసి వెంకటరావు, మండల పరిషత్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం మైనారిటీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక కోర్టు సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి మైనారిటీ హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ మొగల్ షాకీర్ హుస్సేన్ బేగ్, ఎంహెచ్‌పియస్ మార్కాపురం అధ్యక్షులు మొగల్ జాబిర్ హుస్సేన్ బేగ్, గౌరవాధ్యక్షులు షేక్ తాజ్ హుస్సేన్, షేక్ ఖాసిం బాషా, ఉపాధ్యక్షులు లాడిలే కబీర్, షేక్ నాసర్, నియోజకవర్గ ఇన్చార్జి షేక్ మున్వర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేత

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని సంతనూతలపాడు పి.గుడిపాడు కనగాని వారి పాలెం చంద్రపాలెం గ్రామాలకు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు, ఎండ్లూరు, మైనంపాడు, కుంచాలవారి పాలెం గ్రామాలకు ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు, 33 కెవి లైను కింద చెట్లు తొలగించుటకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ వారు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# డా. బిఆర్ అంబేద్కర్ జీవితం ఆదర్శనీయం

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటిగా మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్‌లో వేములకోట వద్ద ఉన్న నూతనంగా స్థాపించిన పగడాల లక్ష్మిరెడ్డి హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భారతరత్న కీర్తిశేషులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా మార్కాపురం మున్సిపాలిటీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీసీ కార్పొరేషన్ సౌజన్యంతో స్వయం ఉపాధి నిమిత్తం మహిళలకు మార్కాపురం పట్టణంలోని 17 వ సచివాలయంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడారు. మహిళల సాధికారికత పట్ల తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ప్రతి మహిళ స్వయం ఉపాధితో ఎదగడానికి ఈ కార్యక్రమం ఎంతో





దోహదపడుతుందని తెలియజేశారు. అనంతరం పొదిలి మండల కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తదనంతరం పొదిలి మండల కార్యాలయంలో 2024-2025 ఆర్థిక సంవత్సరమును గాను మంజూరైన కార్పొరేషన్ లోన్ లబ్ధిదారులకు సంబంధిత మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ఉన్నంతకాలం భారత ప్రజలు మరిచిపోరని భవిష్యత్ తరాలకు ఏమి అవసరమో ముందే అలోంచించి గుర్తించి రాజ్యాంగాన్ని రచించారని వారి దార్శనికత వచ్చే తరాలకు ఆదర్శప్రాయాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు, పొదిలి మండలం తెలుగుదేశం నాయకులు, కార్పొరేషన్ సబ్సిడీ లోన్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వర్ రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే తాటిపర్తి



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లు మహేశ్వరరెడ్డి అనే యువకుడు నిన్న రాత్రి ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుంచి పడి మృతి చెందాడు. మహేశ్వర్ రెడ్డి పార్థివాదేహనికి పూలమాలతో నివాళు లర్పించిన యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు, వైఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్, పెద్దారవీడు మండల వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కఠోర కృషితో బంగారు భవితకు బాటలు వేసుకోవాలి: డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్



కనిగిరి, మేజర్‌న్యూస్: దృఢ సంకల్పం సరైన ప్రణాళిక కఠోర దీక్షతో చదవడం ద్వారా విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని కనిగిరి డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యస్వంత్ అన్నారు. ఇంటర్మీడియట్ రిజల్ట్స్ బైపిసిలో 989/1000 మార్క్స్ సాధించిన కనిగిరి చెందిన షేక్ నజ్మను డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ ప్రత్యేకంగా అభినందించి 10 వేలు ప్రోత్సాహక నగదు అందచేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే పట్టుదల, కృషితో ఎంచుకున్న లక్ష్యాన్ని ఛేదించాలని ఆకాక్షించారు. చదువుకునే రోజుల్లోనే సరైన ప్రణాళికను నిర్దేశించుకొని ఉన్నత విద్యతో బంగారు భవితకు బాటలు వేసుకోవాలని సూచించారు. షేక్ మహమ్మద్ తోపుడు బండిలో పండ్ల వ్యాపారం చేసుకుంటూ కూతురిని కష్టపడి చదివించడం హర్షణీయమని డి.ఎస్.పి అభినందించారు. అలాగే ఆ అమ్మాయిని నీట్ పరీక్ష రాయించి ఉన్నత చదువులు చదివించాలని ఆయన సూచించారు. పేరెంట్స్ పిల్లలని ప్రోత్సహించి చదువు,ఉద్యోగం వైపు పిల్లలని నడపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కనిగిరి సిఐ ఖాజావలి, ఎస్ఐ టి.శ్రీరామ్ పాల్గొన్నారు.

## మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం మండలంలోని గ్రామాలలో పలు పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను మండల టిడిపి ఎస్సీ సెల్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి టి. నరసింహారావు అధ్యక్షుత వహించగా కార్యక్రమాన్ని మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కే గోపి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మొదట అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా టిడిపి నాయకులు బొమ్మినేని రామాంజనేయులు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, మాజీ ఎంపీపీ వివరం గోవిందు, మాజీ సర్పంచ్ రంప తోటి. అంకారావు సంతనూతల పాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేకు ను వీరు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో, చిలకపాడు గ్రామ అభివృద్ధి నాయకులు కే. చిన్నారావు, మండల టిడిపి మహిళా సంఘం అధ్యక్షురాలు ఎన్ మాధవి లత, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ఆర్ వి సురేష్ బాబు, మండల టిఎన్టియుసి అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, సంతనూతలపాడు టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు, మంగమూరు టిడిపి నాయకులు వెయ్యల తిరుపతి స్వామి, ఎస్.శ్రీరామమూర్తి, చిట్టం శెట్టి శ్రీనివాసరావు, జిల్లా బిజెపి నాయకులు సంకె సుబ్బారావు, మండల టిడిపి ఎస్సీ సెల్ నాయకులు అట్లూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేది కనిగిరిలో జరుగు అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆర్యవైశ్య అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, ఆర్యవైశ్య అసోసియేషన్ నాయకులు తాళ్ళపల్లి సత్యనారాయణ, యక్కలి కాశీ విశ్వనాథం తదితరులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు ముఖ్య రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, పార్లమెంటు సభ్యులు, జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ ప్రభుత్వ కార్పొరేషన్ చైర్మన్‌లు, ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొంటారని వారు తెలిపారు.

## టిడిపి సాధికార సారథులపై సమీక్షించిన ఎమ్మెల్యే ఉగ్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: టిడిపి కుటుంబ సాధికారసారథులకు అధిష్టానం ప్రత్యేక గుర్తింపు ఇచ్చి పార్టీ,ప్రభుత్వ పదవుల్లో నియమిస్తున్నట్లు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు.సోమవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో మండలంలోని కుటుంబ సాధికార సారథుల నియామక ప్రక్రియపై మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య,నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబ సాధికార సారథులు నియామకం త్వరితగతిన పూర్తిచేయాలని అదేవిధంగా సాధికార సారథులుగా టిడిపి అభివృద్ధికి కృషిచేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించి కష్టపడి పనిచేసేవారిని నాయకులు నియమించాలని కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరిని పార్టీ గుర్తిస్తున్నట్లు అలసత్వం లేకుండా అధిష్ఠానం అదేశాలమేరకు పార్టీకార్యక్రమాలలో పాల్గొనాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల రమణయ్య, సర్పంచ్ కామనబోయిన వెంకటస్వామి, నాయకులు యన్.సి.మాలకొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, బోయళ్ల నారాయణరెడ్డి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటాద్రి, యేసురత్నం,మహబూబ్ బాషా, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిట్స్‌లో ఘనంగా అంబేడ్కర్ జయంతి



మార్కాపురం, మేజర్‌న్యూస్: సామాజిక న్యాయం, సమానత్వానికి ఆదర్శంగా నిలిచిన భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురం క్యాంపస్‌లోని డిజిటల్ ఇంటరాక్టివ్ సెమినార్ హాల్‌లో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించగా అంబేడ్కర్ చిత్రపటానికి పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులు అర్పించారు. విద్యార్థులు పాల్గొని, అంబేడ్కర్ జీవిత సందేశాలను ప్రతిపాదిస్తూ ప్రసంగాలు, పోస్టర్ ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమం చివర్లో అన్నివర్గాల వారు కలిసి ఆయన ఆశయాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర వహించిందని కళాశాల వర్గాలు తెలియజేశారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామ సభలు



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి, ఈవోఆర్‌డి బ్రహ్మయ్య ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీలో సర్పంచులు అధ్యక్షత వహించి అనంతరం గ్రామసభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి నాడు గ్రామసభలు జరుపుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయ మని, రాజ్యాంగంలో దేశంలోని అన్ని రకాల వర్గాల వారికి ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసిన నిబంధనల మేరకు, నేడు వాటికి అను గుణంగా వాటి నాచరిస్తూ మనం ప్రభుత్వాలను కొనసాగిస్తున్నామని తెలియ జేశారు. కార్యక్ర మంలో ఆయా గ్రామ పంచాయతీల సర్పం చులు, వార్డ్ మెంబర్లు, పంచాయతీ కార్యద ర్శులు,సచివాలయం, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో ఎంపిపి ఆళ్ల సుబ్బమ్మ, ప్రత్యేక అధికారి వందర్ మెన్ అబేత్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలురు బాలికల వసతి గృహలలో ప్రత్యేక అధికారి వందర్ మెన్, ఆళ్ల సుబ్బమ్మ,సర్పంచ్ పొన్న వెంకట లక్ష్మీ ఎంపిటిసిలు, అధికారులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే తహసీల్దార్ కార్యలయంలో డిప్యూటీ తహసీల్దార్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో, సచివాలయంలొ విస్తరణ అధికారి రామ సుబ్బయ్య ఆధ్వర్యంలో జరిగింది.అంబేత్కర్ విగ్రహం వద్ద అబేత్కర్ యూత్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అంబేద్కర్ ఆశయాలాను ప్రతి ఒక్కరు తప్పక పాటించి అయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ రాజ్ కుమార్, విద్య శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ తాహసీల్దార్ పుల్లారెడ్డి, డాక్టర్ శ్రీనివాస రావు, విస్తరణ అధికారి రామ సుబ్బయ్య, సర్పంచ్ వెంకట లక్ష్మీ, అనూష, యంఆర్‌పియస్ నాయకులు, అంబేద్కర్ యూత్, అన్ని గ్రామాల ప్రజలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.






# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన మార్గం దేశానికి దిక్సూచి

ఒంగోలులో ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

నివాళులర్పించిన వివిధవర్గాల ప్రజలు, దళిత సంఘాలు






ఒంగోలు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గం దేశానికి దిక్సూచి, ఆయన చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరూ నడవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**బిజేపి ఆధ్వర్యంలో....**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు బిజేపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్తపట్నం మండలంలో అంబేద్కర్ విగ్రహాలకు జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు పూల దండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం మండల అధ్యక్షులు వై. యలమంద, సుబ్బారెడ్డి, వీరబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

**ఏపి ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో...**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టరేట్‌లో నిర్మించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహానికి దళిత ఉద్యోగుల సంఘం నాయకులు పూలమాలవేసి, కేక్ కట్ చేసి నివాళులర్పించారు. చడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా ఒంగోలు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ అండ్ హెచ్.ఓ.డి డాక్టర్ చిడితోటి సుధాకర్ బాబు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈదర విజయభాను అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో...**

నగరంలోని మంగమూరు డొంకలో ఉన్న ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో డా. బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి కళాశాల డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి పూల దండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారుఖులు టి. రాజేంద్రబాబు, పి. రవితేజ, పి.నీలిమ, ఎస్‌కె నిరూషా, అధ్యక్షపలు వై.పూర్ణ చంద్రరావు, జోషఫ్, తదితరులు ఉన్నారు.

**దళిత హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో...**

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని దళిత హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో నగరంలోని కల్టివేట్ వద్ద గల మదర్ తెరిసా విగ్రహం వద్ద సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోరాట సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు పేముల యోహాను అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షులు చప్పుడు రవిశంకర్ పాల్గొని ఘన నివాళి అర్పించారు.

**దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో...**

భారత రాజ్యాంగాన్ని బిజెపి కబంధహస్తాల నుండి కాపాడుకోవటమే అంబేద్కర్ కు మనమిచ్చే ఘన నివాళీ అని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరపది సుబ్బారావు అన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో 134వ జయంతిని సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి కరవది సుబ్బారావు, సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీ రామ్ శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె వీరారెడ్డి, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సలార్, ఖయ్యూం భాష, పోలేరయ్య, బత్తుల ఆనందరావు, హరీష్ చక్రవర్తి, కొప్పోలు హనుమంతరావు,మునిసిపల్ వర్కర్ ఆదినారాయణ పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

**జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో...**

ప్రకాశం జిల్లా, ఏప్రిల్ 14: భారతరత్న డా. బీఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆద్వర్యంలో పార్టీ కార్యాల యంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద ఉన్న డా. అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి అర్పించారు. అనంతరం పలు వురు నేతలు డా. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, డిసిసి అధ్యక్షలు షేక్ సైదా, సంతనూతలపాడు కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్, బీసీ సెల్ అధ్యక్షుడు నట్టే సుబ్బారావు, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ సుదర్శి రవి, జిల్లా కేకేసీ చైర్మన్ ఉంగరాల శ్రీను,




మాజీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రసూల్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు టీ. సుదీర్, గోరంట్ల కోటేశ్వరరావు, మద్దిపాడు మండల అధ్యక్షుడు కొనిజేటి గురుబాబు, మాజీ జెడ్పీటీసీ బొద్దు సతీష్, పైనం మధు, ఈమని కోటేశ్వరరావు పాల్గొన్నారు.

**దసరాజుపల్లిలో...**

భారతరత్న నవభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమం దసరాజ్ పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ యూత్ ఫోర్స్ దసరాజ్ పల్లి వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పాలేటి సువర్ణ బాబు, గొల్లమూడి కోటేశ్వరరావు, దాసరి సుబ్బారావు, అనిల్,సురేష్ వినోద్, వేణు, కార్తీక్, వందనం జార్జ్,మురళి మొదలగువారు పాల్గొని బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

**వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో...**

భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను మతోన్మాతుల ప్రమాదం నుండి కాపాడుకుందాం అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా స్థానిక హెచ్‌సిఎం కాలేజీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వ్యవసాయ కార్మిక సంఘం నేతలు పూలమాలలు వేశారు.

## భూసేకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని గ్రామ సభ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో ఎండోసెల్ కంపెనీ నిర్మాణం చేస్తున్న సోలార్ ప్లాంట్ నిర్మాణం కొరకు చేస్తున్న భూసేకరణకు వ్యతిరేకంగా గ్రామపంచాయతీ తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శికి సోమవారం మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ టి.శ్రీనివాసులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతామహాలక్ష్మి పుట్టిన రోజు వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: మండల మహిళా సమైక్య నాయకురాలు సముద్రాల సీతామహాలక్ష్మి జన్మదిన సందర్భంగా సోమవారం కేక్ కట్ చేశారు. అనంతరం పొట్టి శ్రీరాములు వీధిలో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతామాలక్ష్మి మాట్లాడుతూ ఎండలు ముదురుతున్న నేపథ్యంలో ప్రజల దహర్తి తీర్చేందుకు మజ్జిగ ఎంతో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. బాటసారులకు మజ్జిగ పంపిణీ ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి ప్రెసిడెంట్ చినమనగండ్ల ఇందిరాకుమారి, సెక్రెటరీ ఆదిశేషారత్నం, కోశాధికారి దర్శి మాధవి, ఒగ్గు లక్ష్మి, కొల్లా సుమ, తెల్లాకుల సత్యలక్ష్మి, అన్నకుసుమ కుమారి, సముద్రాల సీత, సముద్రాల రామలక్ష్మి, సముద్రాల సుజాత, అత్తులూరి సుజాత, పెరుమాళ్ళ పావని, దేవతి అనూష తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

పామూరు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం వైసీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ, వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వైసీపీ కార్యకర్తలతో కలిసి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు గట్ల విజయభాస్కర్ రెడ్డి, మెడబలిమి గురవయ్య, సెంట్రింగ్ చాంద్ బాషా, గోవిందయ్య, అంబటి కొండారెడ్డి, కోటపాటి రమణారెడ్డి, చెనికల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.







# డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం: కల్యాణ్ చక్రవర్తి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్యకల్యాణ్ చక్రవర్తి ఆ మహానీ యుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఆదివారం రాత్రి ఒంగోలు గాంధీ నగర్ లోని అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి పరిచి క్యాండిల్ ప్రదర్శన తో నివాళులు తెలియచేశారు. సోమవారం ఒంగోలు నగరంలోని వెంకటేశ్వర కాలనీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న కల్యాణ్ చక్రవర్తి బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రాజ్యాంగ పీఠికను చదివి, ప్రతి ఒక్కరితో ప్రమాణం చేయించారు. ఈసందర్భంగా అంబేద్కర్ గొపత నాన్ని అందరికీ తెలియజేశారు. అనంతరం కర్నూలు రోడ్డులోని ఉమా మనో వికాస కేంద్రాన్ని సందర్శించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అక్కడి విద్యార్థులతో గడిపి వారికి స్వయంగా వడ్డించి, సిబ్బందిని అడిగి అక్కడి అవసరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు అసెంబ్లీ -5 బీజేపీ మండల అధ్యక్షులు గరికిపాటి వంశీకృష్ణ, బూతు అధ్యక్షురాలు తేలుకుట్ల లక్ష్మీ, బీజేపీ నియోజకవర్గ స్థాయి నాయకులు, కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి, భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హను సందీప్, ముఖ్య అతిథిలుగా మండల టిడిపి అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు మురహరి నరసయ్య, కత్తి తిరుపాలు, ప్రముఖ కాంట్రాక్టర్ బూసి రామకోటి రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, రామినేని దయానందం (టీచర్), టిడిపి ఉపాధ్యక్షులు చావలి చిన్న వెంకటేశ్వర్లు, టిడిపి నియోజకవర్గ రైతు ఉపాధ్యక్షులు గాయం రామిరెడ్డి, హనుమంతుని పాడు ఉప సర్పంచ్ కత్తి కిషోర్, టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాతపూడి బుజ్జి, మండల తెలుగు యువత అధ్యక్షులు తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, గంటా రవి, దుగ్గెంపూడి అంకిరెడ్డి, దొడ్డిచింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, రాబర్ట్, కాటేపల్లి చిన్న ఆవులయ్య, (ఉస్తెల లక్ష్మి నారాయణ బ్యాంకు ఆఫ్ ఇండియా) వేశపోగు రాజేష్, మురహరి శ్రీనివాసులు, మురహరి శ్రీరాములు, కత్తి జకరయ్య కొటికల బాలబాదుర్ల కోటపాటి రమణ, వేము వెంకయ్య, దమ్ము శ్రీనివాసులు, కుడారి బాల చెన్నయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అంబేద్కర్ అభిమానులు, మేధావులు, అధికారులు ప్రజలు విరివిగా పాల్గొని ఘనంగా నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## పేద కుటుంబానికి అండగా మానవత సంస్థ



దర్శి, మేజర్‌న్యూస్: పేద కుటుంబ యజమాను రాలు దివంగత పెసరపాటి ఆదిలక్ష్మి అకాల మరణం చెందిన సదర్భంగా, వారి కుటుంబ సభ్యులు సొంతి ల్లు కూడాలేని దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. మేము మీకు అండగా వుంటామని, దరిశి మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిధులందరూ ముందు కొచ్చి, మానవత సంస్థ తరుపున రూ.5వేలు, ఇతర దాతల సహాయంతో రూ.18,500లు, మరోదాత సానికొమ్ము తిరుపతిరెడ్డి 2 నెలలకు సరిపడా 50 కేజీల బియ్యాన్ని, సోమవారం స్థానిక శివాలయం ప్రక్కన బాధిత కుటుంబ యజమాని గురవాచారి, ఆయన కుమారుడు, కూతురు, స్థానిక పెద్దల సమక్షంలో, దరశి మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిధులు రూ.23500లు ఆర్థిక సహాయాన్ని, 50 కేజీలు బియ్యాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ ప్రతినిధులు చైర్మన్ దేవతి ప్రసాద్, కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు దనిరెడ్డి వెంకటరెడ్డి, ట్రెజరర్ గొర్రెపాటి వేణు, చింతా తిరుపతిరెడ్డి, పొదిలి పెద్దిరాజు, ఖాదర్ మస్తాన్, సుశీలమ్మ, వెంకటరావు, స్టూడియో మల్లి తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: అంబెడ్కర్ జయంతి సందర్బంగా కేవీ.పాలెంలో సిపిఎం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమం కి పొత్తూరి సురేష్ అధ్యక్షత వహించారు ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు పూల దండ వేసి నివాళులు అర్పించినారు. రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య చలివేంద్ర రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పమిడి వెంకట్రావు, పూసపాటి వెంకట్రావు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, గ్రామ నాయకులు బెజవాడ శ్రీను,కొల్లూరి వెంకటేశ్వర్లు, పమిడి రామారావు, దర్శి సుధాకర్, గ్రామ సర్పంచ్ బక్కా శ్రీను, ఉప సర్పంచ్ సోమినేని ప్రసాద్, గోరంట్ల ప్రసాద్, పుట్ట శ్రీను, బక్కా రత్నం, దాసరి హనుమంతరావు,దాసరి నరసింహారావు, వేమా చిన్న కోటేశ్వరరావు, నరసింగరావు, వసంత రావు, మోహన్, అక్కయ్య, మాదాల శ్రీను గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో సోమవారం జరిగిన భారతరత్న అంబేద్కర్ జయంతి వేడుకలను వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్ భారతదేశానికి ప్రజాస్వామ్య దేశంగా రూపొందటానికి అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం పటిష్టంగా ఉండటంతో పాటు భారతదేశ ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతుందని పలువురు నాయకులు కొనియాడారు. టంగుటూరు, తూర్పు నాయుడుపాలెం, సూరారెడ్డిపాలెం, వల్లూరు గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టంగుటూరు అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. మండలంలోని అనంతవరంలో ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు, స్టూడెంట్ యూనియన్ సభ్యులు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని వెలగపూడి, కాకుటూరు వారి పాలెం, జమ్ములపాలెం, కారుమంచి, పొందూరు, కందులూరు, ఆలకూరపాడు గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను పలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ జయంతి వేడుకలను వాడవాడల ఘనంగా నిర్వహించారు.

## బి.ఆర్.అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సంద ర్భంగా పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో వేటపాలెం సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనముగా నివాళులార్పిం చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గురించి మాట్లా డుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, ఉన్నత విద్యావేత్తగా భారత సమాజానికి దిక్సూచి అయ్యారని అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు అన్నారు. ప్రతి ఒక్కరు కూడా జాతీయ భావాలతో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిస్తే, మానవ మనుగడ అభివృద్ధి చెందడమే కాకుండా, భారత దేశ ఆర్థిక అభివృద్ధికి కూడా చేయూతనిచ్చిన వారవుతారని అన్నారు. అదే విధంగా మహిళా అభివృద్ధి, సామాజిక అభివృద్ధి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సహకరించినప్పుడే భారతదేశం ఆర్థిక పరంగా, విద్యా పరంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను ప్రతి ఒక్కరు కూడా పాటిస్తూ ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎడిషనల్ ఎస్పీ డేవిడ్, సంఘ ప్రధాన కార్యదర్శి సుంకర వెంకటలక్ష్మి ప్రసాద్, ఫౌండర్ మెంబర్ ప్రత్తి శరత్ బాబు, కట్టా నత్తానియల్, బొల్లేపల్లి బెంజిమెన్, కన్యకా పరమేశ్వరి దేవస్థానం పందిళ్ళపల్లి అధ్యక్షులు శ్రీమన్నారాయణ, రోటరీ సెక్రెటరీ లక్ష్మణస్వామి, పంచ వృత్తులు సంఘం అధ్యక్షులు ప్రతాపరెడ్డి, కోటిపల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## సేవకుల యూనియన్ అధ్యక్షునిగా సామ్యేలు



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలో దైవ సేవకులుగా పనిచేస్తున్న పాస్టర్స్ అందరూ సోమవారం కురిచేడు మండలం సేవకుల యూనియన్ నూతన అధ్యక్షులుగా కంభంపాటి సామ్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సామ్యూల్ మాట్లాడుతూ ప్రభు యేసు బోధనలు అందరికీ ఆదర్శవంతమని ఆయన సూచించిన మార్గంలో దైవ సేవకులు అదరూ దైవజనులకు, నీతి మార్గాన్ని బోధిస్తూ మంచి మార్గంలో నడవాలని అది దైవ సేవకులుగా మన అందరి కర్తవ్యం అని తెలిపారు. అలాగే మండలంలోని దైవ సేవకులు అందరూ ఒక తాటిపై ఉంది ఒక సమస్య వచ్చినప్పుడు అందరం కలిసికట్టుగా ఆ సమస్యను పరిష్కరించాలని, తనకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అందరికీ తన వంతు సేవలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అతను అదేవిధంగా వీరితోపాటు ఉపాధ్యక్షులుగా పి. గురవయ్య, సెక్రటరీ పి. స్టాలిన్, జాయింట్ సెక్రెటరీ వై.హానోకు ట్రెజరర్ బి .త్రిపురయ్య ఈసీ నెంబర్లు ఎం.దేవ సహాయం, పల్లె ప్రభాకర్ సలహాదారులు జె.రవి, జి.నిమేష్, షేక్ ఖాసిం, కే.రాజశేఖర్, కురిచేడు మండలం నూతన యూనియన్ ఎంపిక జరిగింది.

## పాత్రికేయుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు..

సంతమాగులూరు మేజర్‌న్యూస్: పాత్రికేయుల సంక్షేమమే అజెండాగా ముందుకు వెళ్తామని సంతమాగులూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచర్ల సుబ్బారావు అన్నారు పుట్ట వారి పాలెం లోని అశోక్ ఈ బైక్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ సమావేశం జరిగింది ఇటువంటి ఒత్తులకు లోను కాకుండా ప్రజా సమస్యలను ఎత్తి చూపడమే అజెండాగా ముందుకు వెళ్తామని అన్నారు త్వరలో ప్రస్తుతం ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సంబంధించి వనరుల సమీకరణ చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బి.వి కృష్ణారెడ్డి ట్రెజరర్ మొగిలి సుబ్బారావు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## జార్జి కళాశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి




మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి యూనిట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, అంతర్జాతీయ మేధావి భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా సోమవారం కళాశాల ప్రాంగణంలో గల అంబేద్కర్ భవన్ నందు గల ఆ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు, డీన్ డాక్టర్ ఎం మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. కళాశాల సాంకేతిక సలహాదారు మరియు మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తమ సందేశంలో సమ సమాజ స్వాప్నికుడు. దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న, డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికివే మా ఘన నివాళులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అంబేద్కర్ లైఫ్ హిస్టరీ టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ జోసఫ్, డాక్టర్ పీపీస్ నాయక్, వైవి ఆది సత్యనారాయణ, ఎన్ఎస్-ఎస్ పి ఓ సురేష్ కుమార్, ఎన్సిసి ఏఎన్ఓ కెప్టెం అనిల్, వివిధ విభాగాధిప తులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: దళితుల మహిళల కార్మికుల అన్ని వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ కృషి చేశారని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిన మదన్ మనోహర్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. జరుగుమల్లి, చింతలపాలెం, దావ గూడూరు, సాదువారిపాలెం గ్రామాలలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిన్నిక శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిన మదన్ మనోహర్ మాట్లాడుతూ విద్య ఉద్యోగాలు రాజకీయాల్లో రిజర్వేషన్ అంబేద్కర్ ఆశయాలని మరోసారి గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడలో నడవాలని మరోసారి గుర్తు చేశారు అంబేద్కర్ చేపట్టిన ఉద్యమాల గురించి కూడా ఈ సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు పురస్కరించుకొని మార్కాపురం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సమాజంలోనీ ప్రజలకు తెలియజేస్తూ రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి హక్కులు నేడు సమాజానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో వివరిస్తూ, సమాజం పట్ల ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరించడం ద్వారా విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించవచ్చని ప్రజలకు తెలియజేశారు. అనంతరం పట్టణంలోని పేదవారికి అల్పాహారాన్ని అందించడం జరిగింది. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు ఎం.సైదు బాబు, డాక్టర్ ఎం.రాజ మోహన్ రావు పాల్గొన్నారు.

# గంగమ్మతల్లి తిరునాళ్లకు పోటెత్తిన భక్తులు

### ప్రత్యేక పూజల్లో గొట్టిపాటి లక్ష్మి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన తిరుణాల్లో శ్రీ గంగమ్మ తిరుణాల ఒకటి. ఈ ఏడాది 100 వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ సిబ్బంది గంగమ్మ జాతరను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించేందుకు పలు జిల్లాల నుండి భక్తులు ఉదయం నుంచే అధిక సంఖ్యలో పాల్గొని గంగమ్మకు పొంగల్లు, కొబ్బరికాయలు కొట్టి, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు. అలాగే పక్కన ఉన్న నాగదేవత పుట్ట శిలలను ,పార్వతీ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారికి దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా చైర్మన్ కే గురుబ్రహ్మం ఘన స్వాగతం పలికారు. దేవస్థానాన్ని విద్యుత్ దీపాలతో అలకరించిన ఆలయ సిబ్బంది.స్థానిక ఎస్సై ఎస్.మల్లికార్జునరావు ఆధ్వర్యంలో తిరణాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా 250 పైగా పోలీస్.వారితో బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహన రాకపోకలు క్రమబద్ధీకరించడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూశారు. బొమ్మల, తినుబండారాలు దుకాణదారులు అధిక సంఖ్యలో ఏర్పాటు చేశారు. సేవా సంస్థల ఆధ్వర్యంలో అన్నదానం, చల్లని మజ్జిగ, మంచి నీళ్లు పంపిణీ చేశారు. విద్యుత్తు ప్రభలు ఏర్పాటు చేశారు. సంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేశాయి.

# మత ఉన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్ళ, వేంపాడు, ముండ్లమూరు గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘం కెవిపిఎస్ సిఐటియు అంబేద్కర్ యూత్ ఫోర్స్ సంఘాలతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సభలను నిర్వహించారు. ముండ్లమూరులో సిఐటియు, వేంపాడులో కేవీపీఎస్ మారెళ్ళలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జయంతి సభలు జరిగాయి. కోటేశ్వరరావు ఆంజనేయులు, శ్రీను, బి.హనుమంతరావు, సత్యం, తిరుపతమ్మ, చిన్న ఏడుకొండలు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు. ముండ్లమూరులో దళిత సంఘాల నాయకులు పాలేపోగు డగ్లాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్‌లు పంపిణి చేశారు.

## పొట్టి శ్రీరాములు జయంతిని విజయవంతం చేయండి



పామూరు, మేజర్ న్యూస్: తెలుగు వారి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 56 రోజుల ఉపవాస దీక్షతో జీవితాన్ని త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలుగు యువత పట్టణ అధ్యక్షులు, వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షులు పందిటి హరీష్ అన్నారు. ఈనెల 16న కనిగిరి పట్టణంలో జరిగే అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలకు విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం సాయంత్రం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం వద్ద ఆర్యవైశ్య సోదరులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు తడిక మల్ల సుబ్బారావు, కన్యకా పరమేశ్వరి దేవస్థాన చైర్మన్ కోట నరసింహారావు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## రేపు చీమకుర్తిలో బహిరంగ ప్రజావేదిక

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తిలో 16వ తేదీ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు బహిరంగ ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యక్రమ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. చీమకుర్తి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 1-4-23 నుండి 31-3-24 వరకు మధ్యకాలంలో జరిగిన ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందం ఆయా గ్రామపంచాయతీలో గుర్తించిన అంశాలపై నిర్వహించడం జరుగుతుందని, కావున సమావేశానికి ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు హాజరు కావాలని కోరారు.

## ఘనంగా పోషణ పక్షోత్సవాలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్ల గ్రామంలో ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవ లు నిర్వహించారు.గర్భిణీ, బాలింత లకు పిల్లలు తల్లులకు పోషకహారం గురుంచి తెలియచేసారు. పాటించాలిసిన ఆరోగ్య నియమాలు గురుంచి హెచ్ఈ రాజు తెలిపారు. వెయ్యి రోజులు సంరక్షణ గురుంచి సిహెచ్ఓ వెంకటరావు తెలియచేసారు.అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పోషకహారని సద్వినియోగం చేసుకోవాలని సూపర్ వైజర్ యశోద అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఎస్.నాగేశ్వరావు, ఆశ వర్కర్‌లు కౌసల్య, రాజ్యం, అంగన్వాడీ కార్యకర్తలు రమణ కుమారి, నరసమ్మ, గరాటమ్మ, పద్మజ, శ్రీదేవి, రోజా తదితరులు పాల్గొన్నారు.

